# ఘనంగా గోదావరి నది హారతి



4 లో


సూర్య
దినపత్రిక
www.suryaa.com



ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
గురువారం । 13 । ఫిబ్రవరి । 2025 । పేజీలు : 18


# మండమెలిగే మేడారం వెలిగే







**మేడారం, కన్నెపల్లి బయ్యక్కపేట గ్రామాలలో సమ్మక్క సారక్క పండుగ సందడి**

**భక్తులతో కోలాహలంగా మారిన గ్రామాలు**

**బుధవారం ఆయా గ్రామాలలో మొదలైన అంకురార్పణ**

**గురువారం నుంచి శనివారం వరకు భక్తుల సందడి**

సూర్య ఉమ్మడి బ్యూరో, మేడారం, ఫిబ్రవరి 12 మేజర్ న్యూస్ సూర్య: మాఘ శుద్ధ పౌర్ణమిని పురస్కరించుకొని మేడారం, బయ్యక్కపేట, కన్నెపల్లి గ్రామాలలో వెలసిన ఆదివాసి ఆరాధ్య దైవాలు సమ్మక్క సారలమ్మల పండగ సందడి బుధవారం నుంచి మొదలైంది. ఈ పండుగను పురస్కరించుకొని ఆయా గ్రామాలలో సమ్మక్క సారలమ్మ పూజారులు రక్షాబంధన కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ పొలిమేరలలో బూరిక స్తంభాలు నాటి మామిడి తోరణాలు కట్టారు. గ్రామంలో గల బొడ్రాయి గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం రాత్రి మేడారంలో పూజారులు దేవతల గద్దెల వద్ద డోలు, వాయిద్యాలతో జాగరణ నిర్వహించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రెండేళ్లకోసారి మిగతా 8లో..



# జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదు

**సరిపడ నిల్వలున్నాయి**

**రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదు**

**జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్**



2 లో



# కళ్ళల్లో మిర్చి...రైతు కళ్ళల్లో కారం

**మద్దతు ధర కల్పించక**

**రైతుల నడ్డి విరుస్తున్న ప్రభుత్వాలు**

**గిట్టుబాటు ధర లేక రైతుల గగ్గోలు**

**పెట్టుబడి బారెడు దిగుబడి మూరెడు**

**అప్పులఊభిలో మిర్చీరైతు**

**మహబూబాబాద్ జిల్లా లో 50వేల ఎకరాల్లో సాగు**

6 లో

**గతేడాది ఘనం. నేడు అధ్వానం**

**రోజురోజుకూ పతనమవుతున్న ధరలు**

**గతేడాది పంట గోదాముల్లోనే**

**గ్రేడింగ్ పేరుతో దండుకుంటున్న దళారులు**

**మార్కెట్ కు పంటను తీసుకెళ్లితే కాటికెళ్లినట్లే**

**ఆందోళనలో రైతులు**

## అక్రమంగా ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు

**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

2 లో





## అక్రమంగా ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



వర్దన్నపేట,12ఫిబ్రవరి(మేజర్ న్యూస్ సూర్య): ఎవరైనా అక్రమంగా ఇసుక రావాణాకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులను అదేశించారు.రాష్ట్ర వ్యాప్తంగా ఇసుక అక్రమ రవాణా పై ఉక్కు పాదం మోపేందుకు వరంగల్ కమిషనరేట్ పోలీసులు సన్నద్ధమయ్యారు.ఇందులో భాగంగా బుధవారం వరంగల్ పోలీస్ కమిషనర్ వర్ధన్నపేట మండలం ల్యాబర్తి గ్రామ శివారులోని ఇసుక ర్యాంపులను పరిశీలించారు.ఇసుకను అక్రమంగా రవాణాకు పాల్పడే వారిపట్ల సున్నితంగా వ్యవహరించవద్దని పోలీస్ కమిషనర్ అధికారులను అదేశించారు.

## జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదు

### సరిపడ నిల్వాలు న్నాయి

### రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదు

### జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 12 మేజర్ న్యూస్:జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరతా లేదనిసరిపడా నిల్వాలు న్నాయని రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రభి సీజన్ లో వరి 85,675 ఎకరాల్లోను, మొక్కజొన్న 16,843 ఎకరాల్లోను ఇతర ఉద్యాన పంటలతో కలిపి 22,670 ఎకరాలు సాగయినట్లు జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాస్కర్ తెలిపారు. ఈ సాగు విస్తీర్ణం జిల్లా మొత్తం 1,25,118 ఎకరాలుగా ఉందనిఈ విస్తీర్ణానికి అవసరమైన యూరియా 18,800 టన్నులుగా అంచనా వేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే మన జిల్లాలో రైతాంగం నవంబర్ మొదటివారం నుంచి ఇప్పటివరకు 10,513 టన్నులు కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే మన జిల్లాలో యూరియా 2570 టన్నులు నిల్వ ఉందని తెలిపారు. ఇంకా మన జిల్లాకు 5,717 టన్నులు అవసరం ఉందని, ఫిబ్రవరి మార్చి నెలలో రైతాంగానికి అందుబాటులోకి వస్తుందని తెలిపారు. మన జిల్లాకు మార్కెఫెడ్ ద్వారా 2 వేల టన్నులు యూరియా కమిషనర్ కేటాయింపు చేయడం జరిగిందని తెలిపారు. యూరియా విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అలాగే డీలర్ల వద్ద కూడా యూరియా అందుబాటులో ఉంటుందని తెలిపారు. మన జిల్లాలో దాదాపుగా అన్ని ఎరువుల దుకాణాల్లో నానో యూరియా అందుబాటులో ఉందని, ఇది యూరియా కంటే కూడా ఉత్తమంగా పనిచేస్తుందని శాస్త్రవేత్తలు నిర్ధారణ చేశారని తెలిపారు. రైతాంగం అందుబాటులో ఉన్న నానో యూరియాను కూడా సమర్థవంతంగా వాడుకొని తమ పంటల దిగుబడిని సాదించాలని ఆయన సూచించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన

# కులగణన దేశానికే ఆదర్శం

### బిఆర్ఎస్, బిజెపి నాయకులకు కుల గణన పై మాట్లాడే నైతిక హక్కు లేదు

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

### విపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలి

### కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి



పరకాల, ఫిబ్రవరి 12, మేజర్ న్యూస్ సూర్య: కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన దేశానికి ఆదర్శమని, బిఆర్ఎస్, బిజెపి నాయకులకు కులగణన పై మాట్లాడే నైతిక అర్హత లేదని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. బుధవారం పరకాల పట్టణంలోని వెల్లంపల్లి రోడ్డులో గల మహాదేవ్ ఫంక్షన్ హాల్ లో పరకాల టౌన్, పరకాల, నడికూడ మండలాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ,టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య , కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి గారు పాల్గొని, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు బీసీ కులగణన,ఎస్సీ వర్గీకరణ, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల పై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కులగణన పూర్తి చేయడంతో పాటు ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో తీర్మానం చేస్తూ తీసుకున్న నిర్ణయాన్నీ ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్లాలని తెలిపారు. కులగణనపై విపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. దేశంలో ఎక్కడా లేని విధంగా జనాభా ప్రాతిపదికన బీసీ వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేసిన బీసీ కులగణన చారిత్రాత్మకం అని అన్నారు. రాష్ట్రంలో కులగణన సర్వే నిర్వహిస్తే కేసీఆర్, ఆయన కుటుంబం సహా ఆ పార్టీ నేతలు కొందరు వివరాలు ఇవ్వలేదని మండిపడ్డారు. వీరంతా ఎందుకు సర్వేలో వివరాలు నమోదు చేయలేదో రాష్ట్ర ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలే పాలకులు- ఇది ప్రజా పాలన ప్రజల ఆర్థిక అభివృద్ధికి చిత్తశుద్ధితో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని,పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో 55 వేల పై చిలుకు ఉద్యోగాలు భర్తీ చేసామని, ఆర్టీసీ బస్సులల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ 5 లక్షల నుండి 10 లక్షలు వరకు పెంపు, గృహజ్యోతి పథకం,500 రూ వంట గ్యాస్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ, సన్న వడ్లకు 500 బోనస్, తదితర సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వ్యవస్థలను ఒక్కొక్కటిగా చక్కదిద్దుతూ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ క్రమశిక్షణతో ఆదాయ వనరులను సమకూర్చు కుంటూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలపై దృష్టి సాధించామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ప్రతి కార్యకర్త సమన్వయంతో పార్టీని పటిష్టపరచాలని, నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తామన్నారు. టీపీసీసీ ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ మరియు ఏడాది పాలనలో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో ఉన్నప్పుడు ఉపాధి హామీ పథకం తీసుకురావడం, ప్రధాని అయ్యే అవకాశం ఉన్నప్పటికీ కాకుండా మన్మోహన్ సింగ్ గారిని ప్రధానిని చేసిన ఘనత సోనియా, రాహుల్ గాంధీ గారిది అని,ఎన్నో పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని ఈసందర్భంగా చెప్పారు. కూడా చైర్మన్ శ్రీ ఇనుగల వెంకట్రాం రెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళి, విపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. గత 10 సంవత్సరాల బి ఆర్ స్ పాలనలో తెలంగాణ ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రముగా మార్చి రాష్ట్రాన్ని దివాలా తీయించడమే కాకుండా నిరుపేదలకు అందించాల్సిన కళ్యాణ లక్ష్మి పథకం, సీఎంఆర్ఎఫ్ లో కూడా అవినీతికి పాల్పడిందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని, ఏకసభ్య కమిషన్ ఎస్సీ ల్లోని 59 ఉపకులాలను 3 గ్రూపులుగా విభజించి 1:9:5 నిష్పత్తిలో రిజర్వేషన్లను అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ మండల అధ్యక్షులు కోయడ శ్రీనివాస్, కట్కూరి దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## ప్రజలకు తాగునీటి ఎద్దడి సమస్య లేకుండా

# అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలి

### పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి



తొర్రూర్ ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్ (సూర్య) :పాలకుర్తి నియోజకవర్గంలో ప్రజలకు తాగునీటి ఎద్దడి సమస్య లేకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. రాబోయే వేసవి కాలంలో నీటి ఎద్దడి ఏర్పడకుండా ముందస్తు చర్యలు తీసుకునేందుకు తొర్రురు పట్టణంలోని హరిపిరాల రోడ్ వద్ద ఉన్న మంచినీటి బావిని పెద్ద చెరువు వద్ద ఉన్న మంచినీటి బావిని సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూతా గునీటి వనరుల స్థితిని పరిశీలించారు నీటి నిల్వలు, నీటి శుద్ధి స్థాయిలను పునర్ పరిశీలించాలన్నారు. వేసవి కాలంలో తాగునీటి ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు తెలిపారు. నీటి నిల్వలు తగ్గకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైతే మరిన్ని తాగునీటి వనరులను ఏర్పాటు చేయాలని, నీటి సరఫరాను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. ప్రజలకు తాగునీటి సరఫరా విషయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులకు స్పష్టం చేశారు. తొర్రురు పట్టణం ప్రాంత ప్రజలు వేసవికాలంలో తాగునీటి కొరతకు గురికాకూడదనే లక్ష్యంతో ముందస్తుగా చర్య చేపడుతున్నామన్నారు. నీటి వనరుల సంరక్షణ, మెరుగైన నిర్వహణ, సరైన సరఫరా కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని. ప్రజలకు తాగునీటి విషయంలో ఇబ్బంది కలిగితే ఎవర్ని ఉపేక్షించేది లేదన్నారు. అందుకే, అధికారులకు తగిన ఆదేశాలు ఇచ్చాం' అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమండ్ల తిరుపతిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య తొర్రూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోమ రాజశేఖర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, గంజి విజయపాల్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, దేవేందర్ రెడ్డి,చెదిరాల రవి, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







## ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం

నర్సంపేట, ఫిబ్రవరి 12, మేజర్ న్యూస్ (సూర్య): నర్సంపేట పట్టణం లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కన్వీనర్స్ కట్ల రామచందర్ రెడ్డి మరియు గుడిపూడి రాధాకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం రోజున వాసవి కల్యాణ మండపం లో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర నాయకులు వన్నాల శ్రీరాములు మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నర్సంపేట ఎమ్మెల్సీ ఇన్చార్జ్ చాడ శ్రీనివాస్ రెడ్డి, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, జిల్లా ఎమ్మెల్సీ ఇంచార్జి బైరి మురళి కృష్ణ పాల్గొని ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థి పులి సరోత్తం రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించమని ఉపాధ్యాయులను అభ్యర్థించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమం లో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, రాష్ట్ర ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి తడక అశోక్ మరియు సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్, వనపర్తి మల్లయ్య నియోజకవర్గంలోని వివిధ మండల అధ్యక్షులు మరియు కార్యకర్తలు సీనియర్ నాయకులు పాల్గొన్నారు

## నిబంధనలు పాటించని అక్రమ నిర్మాణాలను అడ్డుకట్ట వేయాలి

### నర్సంపేట పట్టణంలో యధేచ్ఛగా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు

### అక్రమ నిర్మాణదారుల పై కఠిన చర్యలు తీసుకోవాలి

### నర్సంపేట మున్సిపల్ కార్యాలయం ముందు ఎం సిపిఐ యు ఆందోళన



నర్సంపేట, ఫిబ్రవరి 12, మేజర్ న్యూస్ (సూర్య): ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నర్సంపేట పట్టణంలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం రోజున నర్సంపేట మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన చేశారు.ఎం సి పి ఐ యు పార్టీ. నర్సంపేట పట్టణం నెక్కొండ రోడ్డులో గ్రీన్ ల్యాండ్ పార్క్ వెనకాల మరియు నెక్కొండ రోడ్డులోని రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్లే దారిలో , మరియు ద్వారకపేట రోడ్డులో రిజిస్ట్రేషన్ ఆఫీస్ కి వెళ్లే దారిలో అక్రమంగా నిబంధనలు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్నారని ఎంసిపిఐ యు రాష్ట్ర కమిటీ సభ్యులు వంగల రాగసుధ ,నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి ఆరోపించారు .ఈ మేరకు మున్సిపల్ కార్యాలయంలో అక్రమ నిర్మాణాలపై వినతిపత్రం అందజేశారు. మున్సిపల్ అధికారులు కేవలం మామూళ్లకు అలవాటు పడ్డారని ,సామాన్య ప్రజలు ఒక ఇల్లు నిర్మాణం చేసుకోవాలంటే నెలల తరబడి మున్సిపల్ ఆఫీస్ చుట్టూ తిరిగిన పర్మిషన్ ఇవ్వకుండా , అదే డబ్బున్న బడాబాబులు డబ్బులకు ఇవ్వగానే నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు ఇస్తూ యదేచ్ఛగా దోపిడి కొనసాగిస్తున్నారని మండిపడ్డారు .వెంటనే అక్రమ నిర్మాణాలను కూల్చివేసి వారిపై చర్యలు తీసుకోవాలని , లేని పక్షంలో దశల వారి ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో ఎం సి పిఐ యు డివిజన్ నాయకుడు అనుమాల రమేష్ ,విద్యార్థి సంఘం నాయకురాలు గణిపాక బిందు ,టౌన్ నాయకులు బైరబోయిన నరసయ్య జన్ను విజయ దొమ్మాటి విమల జి లక్ష్మి జే , సమ్మక్క ,అరుణ తదితరులు పాల్గొన్నారు .

# మీ సేవా కు వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దు

### రెవెన్యు అదనపు కలెక్టర్ కె. వీరబ్రహ్మాచారీ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి12, మేజర్ న్యూస్ (సూర్య ): మీ సేవా కు వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దని రెవెన్యు అదనపు కలెక్టర్ కె. వీరబ్రహ్మాచారీ అన్నారు. జిల్లాలోని మీ సేవా కేంద్రాల యొక్క పనితీరుపై బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో రెవెన్యు అదనపు కలెక్టర్ కె. వీరబ్రహ్మాచారీ అధ్యక్షతన జిల్లా లోని మీ సేవా వి ఏల్ ఈ (మీ సేవా నిర్వాహకులు) లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మీ సేవా కు వచ్చే ప్రజలకు





ఇబ్బందులు కలిగించవద్దని , ప్రజల నుండి ఎటువంటి ఫిర్యాదులు రాకూడదని అన్నారు. అలాగే పెన్షన్స్ కి సంబంధిన సర్వీస్ యూ డీ ఐ డీ గురించి డీపీఎం పెన్షన్లు ( డీ ఆర్ డీ ఏ ) శంకర్ మరియు డీ ఎం టీజీటి ఎస్ రఘుపతి మరియు టి ఎస్ ఆన్లైన్ దుర్గం రాకేష్ నిర్వాహకులకు శిక్షణ ఇచ్చారు. మీసేవ నిర్వాహకులకు ప్రతి నెల సమావేశం నిర్వహించటం జరుగుతుందని అందులో మీసేవ టెక్నికల్ ఇష్యూస్ మరియు మీసేవ సర్వీసులపై చర్చించటం జరుగుతుందని నిర్వాహకులు ప్రతినెల విధిగా సమావేశానికి తప్పక హాజరు కావాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ ప్రశాంత్, జిల్లాలోని మీ సేవా నిర్వాహకులు పాల్గొన్నారు.

# సాంఘీక శాస్త్రం ద్వారానే సామాజిక జ్ఞానం పెరుగుతుంది

### జనగామ జిల్లా డీఈవో ఎం. రమేష్

స్టేషన్ ఘనపూర్,ఫిబ్రవరి12,మేజర్ న్యూస్(సూర్య):సాంఘీక శాస్త్రం ద్వారానే విద్యార్థులలో సామాజిక జ్ఞానం పెరుగుతుందని జనగామ జిల్లా విద్యాధికారి ఎం. రమేష్ అన్నారు. బుధవారంస్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివునిపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్టేషన్ ఘనపూర్, జఫర్గడ్, చిలుపూర్ మండలాల సోషల్ స్కూల్ అసిస్టెంట్ల కాంప్లెక్స్ సమా వేశంలో డిఈవో పాల్గొని మాట్లాడారు. గణితం, ఫిజిక్స్ సముద్రం అయితే సోషల్ సబ్జెక్ట్ మహాసముద్రం లాంటిది అన్నారు. స్పెషల్ ఉపాధ్యాయులు ఈ విషయంలో విస్తృతంగా కృషి చేయాలన్నారు. టెన్త్ పరీక్షల్లో 100 శాతం ఫలితాల సాధనకు కృషి చేయాలన్నారు.అనంతరం పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. విద్యార్థులు సమయం వృధా చేసుకోకుండా కష్టపడి చదవాలని అన్నారు. తల్లిదండ్రులు మీ మీద ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, వారి ఆశలు నెరవేర్చాలన్నారు. మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు మంచి పేరుతీసుకురావాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఏఎంవో బి శ్రీనివాస్, హెచ్ ఎం కే రమేష్, ఎం సంపత్, ఆర్పీలు కె.కృష్ణవేణి డి. వెంకటేశ్వర్లు,



ఉపాధ్యాయులు దేవేందర్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, శ్రీనాథ్, శ్రీనికాంత్, రజని తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గోదావరి నది హారతి

కాళేశ్వరం ఫిబ్రవరి 12(మేజర్ న్యూస్ సూర్య ): జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం క్షేత్రంలో దేవాదాయ ధర్మా దాయ శాఖ కమీషనర్ హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు ప్రతి నెల పౌర్ణమి రోజున గోదావరి నదీ హారతి కార్యక్రమం నిర్వహించుట జరుగు చున్నది. అందులో భాగంగా ప్రధాన అర్చకులు టి .కృష్ణమూర్తి ఆధ్వర్యం లో వేద పండితులు, అర్చక స్వాములు శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి దేవస్థానం నుండి మంగళ వాయిద్యాలు నడుమ భక్తులతో త్రివేణి సంగమ తీరానికి చేరుకున్న అర్చక బృందం వేద మంత్రోచ్చా రణాల తో గోదావరి నదీ హారతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్. మహేష్, ఆలయ పర్యవేక్షకులు బుర్రి శ్రీనివాస్ గౌడ్, దేవస్థానం సిబ్బంది, కాలేశ్వరం గ్రామస్తులు ,భక్తులు, మహిళలు, సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## ఐనవోలు పోలీస్‌స్టేషన్‌ను

### ఆకస్మిక తనిఖీ చేసిన సీపీ




ఐనవోలు ,ఫిబ్రవరి 12 మేజర్ న్యూస్ సూర్య: ఐనవోలు పోలీస్ స్టేషన్ను బుధవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆకస్మిక తనిఖీ చేశారు. ఉదయం ఐనవోలు పోలీస్ స్టేషన్కు చేరుకున్న పోలీస్ కమిషనర్ ముందుగా స్టేషన్ భవన పరిసరాలను పరిశీలించారు. అనంతరం శివరాత్రి పండుగ వేళ ఐనవోలు దేవాలయంలో బందోబస్తు వివరాలను ఎస్ఐ శ్రీనివాస్ను సీపీ అడిగి తెలుసు కున్నారు. సీపీ వెంట ఏసీపీ తిరుపతి ఉన్నారు.

# టిఎస్‌జెయూ ఆధ్వర్యంలో 2కె రన్

### డ్రగ్ రహిత తెలంగాణ కోసం అందరం పోరాడాలి

### జెండా ఊపి 2కె రన్ ప్రారంభించిన

### మున్సిపల్ కమిషనర్, పోలిస్ కమీషనర్



వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి12 మేజర్ న్యూస్ (సూర్య): డ్రగ్స్ మహమ్మారిని పారద్రోలి ఉజ్వలమైన భవిష్యత్తు నిర్మాణమే ధ్యేయంగా ప్రజలలో అవగాహన కోసం బుధవారం వరంగల్ లో టి ఎస్ జే యు (జర్నలిస్టు యూనియన్) ఆధ్వర్యం లో పోచమ్మ మైదాన్ జంక్షన్ నుండి కాకతీయ మెడికల్ కళాశాల వరకు 2కె రన్ నిర్వహించారు.బుదవారం 2కే రన్ ను జిడబ్ల్యూఎంసీ బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడేతో కలిసి జెండా జూపి ప్రారంభించిన




నగర పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా.ఈ సందర్భం గా 2కె రన్ లో పాల్గొన్న విద్యార్థులు, అతిథులకు టిఎస్ జే యు వరంగల్ కమిటీ సభ్యులు శాలువాలు జ్ఞాపికలు అందజేసి సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రగ్ రహిత తెలంగాణ కోసం ప్రతి ఒక్కరు కంకణాబద్ధులై డ్రగ్ మహమ్మారి పై పోరాటం చేయాలని అన్నారు. ముఖ్యంగా గంజాయి, డ్రగ్ లాంటి పదార్థాలకు బానిసలు కావాద్దని సూచించారు.అనంతరం 2కె రన్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరి కి టిఎస్ జెయు జర్నలిస్టులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో ఏ సి పి నందిరాం నాయక్,వరంగల్ డి పి ఆర్ ఓ ఆయూబ్ అలీ, డి వై ఎస్ ఓ సత్యవాణి, పోలీసు ఇన్స్పెక్టర్ లు అబ్దుల్ శుకూర్, వెంకటరత్నం,గోపి, రామకృష్ణ, తహసీల్దార్ ఇక్బాల్ నార్కోటిక్ డ్రగ్స్ ఇన్స్పెక్టర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశిత లక్ష్యాలను చేరుకోకుంటే చర్యలు తప్పవు

### బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

### పన్ను వసూళ్ల తీరు పై సమీక్షా సమావేశం

వరంగల్ టౌన్, ఫిబ్రవరి 12 ,మేజర్ న్యూస్ సూర్య: నిర్దేశిత పన్ను వసూళ్ల లక్ష్యాలను చేరుకోకుంటే చర్యలు తప్పవని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. బుధవారం పన్ను వసూళ్ల పురోగతి పై ప్రధాన కార్యాలయం లో రెవెన్యూ అధికారులతో జరిగిన సమావేశం లో కమిషనర్ సమీక్షించి సమర్థవంతంగా వసూళ్లు జరపడానికి తగు సూచనలు చేశారు. ఈ






సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ గత వారం నిర్వహించిన పన్ను వసూళ్ల సమావేశం అనంతరం పన్నుల వసూళ్ల తీరు ఆశాజనకం గా లేదని అసంతృప్తి వ్యక్తం చేస్తూ వచ్చే వారం లోగా పన్ను వసూళ్ల లో పురోగతి లేకుంటే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రతి రోజు పన్ను వసూళ్ల తీరును డిప్యూటీ కమిషనర్ లు క్షేత్ర స్థాయి లో పర్యటించి పన్ను వసూళ్లు పై దృష్టి సారించాలని, ఆర్ ఓ లు డిప్యూటీ కమిషనర్ లు బాధ్యతాయుతంగా పన్ను వసూళ్లు జరిపేలా చూడాలని కమిషనర్ అన్నారు. ప్రాపర్టీ టాక్స్ వసూళ్ల లక్ష్యం 117. 34 కోట్లు కాగా ఇప్పటివరకు 48.27 కోట్లు అనగా 41.4% జరిగినట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, డిప్యూటీ కమిషనర్లు రవీందర్, ప్రసన్న రాణి, రాజేశ్వర్ లతో పాటు పన్నుల అధికారి రామకృష్ణ, ఆర్ ఓ లు షేహజాది బేగం, శ్రీనివాస్, యూసుఫొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# విపక్షాల ఆరోపణలు అర్ధరహితం

### బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణపై విమర్శలను తిప్పికొట్టాలి

### కులగణన సర్వే అత్యంత పారదర్శకంగా జరిగింది

### పదేళ్ల కిందట సమగ్ర కుటుంబ సర్వే వివరాల పత్తా లేదు

### ఎస్సీల్లో 36 కులాలు ఉండి వర్గీకరణ జరగక ఏళ్ల తరబడి వెనకబడి పోయారు

### కామారెడ్డి డిక్లరేషన్ లో హామీని ప్రజా ప్రభుత్వం నిలబెట్టుకుంది

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 12 మేజర్ న్యూస్: బిసి కులగలన వర్గీకరణ పై విపక్షాలు అర్ధ రహితమైన ఆరోపణలు చేస్తున్నాయని. ఏడాది కాలంలోనే ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుంటే, ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని భరించలేకే విపక్షాల వ్యాఖ్యలు చేస్తున్నాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారంభూపాలపల్లి సితార గ్రాండ్ హోటల్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు నిర్వహించిన బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ అవగాహన ర్యాలీలో కాంగ్రెస్ నేతలతో ఎమ్మెల్యే, గండ్ర సత్యనారాయణ రావు డీసీసీ అధ్యక్షుడు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్.భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్ లో జరిగిన బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ అవగాహన సభలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణపై విపక్షాల విమర్శలను తిప్పికొట్టాలని అన్నారు. ఎస్సీల్లో 36 కులాలు ఉండి కూడా వర్గీకరణ జరగక ఏళ్ల తరబడి వెనకబడి పోయారని అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ లో పేర్కొన్న హామీని నిలబెట్టుకుందని అన్నారు. కులగణన సర్వేను మళ్లీ చేయాలన్న కేటీఆర్ వ్యాఖ్యలను బీసీ సమాజం క్షమించదని ఎమ్మెల్యే అన్నారు. 2014లో భారాసా సమగ్ర కుటుంబ సర్వే చేసి కనీసం ఆ లెక్కలను కూడా బయటకు చెప్పలేని, ఇప్పుడు మాట్లాడటం సిగ్గుచేటని ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంటే భరించలేక కేటీఆర్ ఇలాంటి వ్యాఖ్యలు చేశారని ఎమ్మెల్యే అన్నారు. ఎంతో శాస్త్రీయంగా ప్రభుత్వ సిబ్బందిని పెట్టి ఇంటింటికి తిరిగి పరిశీలించి వివరాలు సేకరించినట్లు ఎమ్మెల్యే చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారాస – బీజేపీ లోపాయికారి ఒప్పందం చేసుకున్నాయని ఆరోపించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సాధ్యమైనంత ఎక్కువ స్థానాలు ఏకగ్రీవం అయ్యేలా కృషి చేయాలని నేతలకు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులు గ్రామాలలో కలిసికట్టుగా పనిచేయాలని, వర్గాలుగా విడిపోయి గ్రామాలల్లో ఇబ్బందికర పరిస్థితులను సృష్టిస్తే ఊరుకునేది లేదని ఎమ్మెల్యే అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పేదల సంక్షేమాన్ని పట్టించుకోలేదన్నారు. ఏడాది కాలంలోనే ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుంటే, ప్రజా ప్రభుత్వాన్ని బద్ నాం చేస్తున్న బీఆర్ఎస్ కు స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ అవగాహన ర్యాలీ, సభలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






## రెడ్ బకెట్ బిర్యాని పాయింట్ కు జరిమానా

### ఆహార పదార్థాలు నిల్వ ఉంచి

### విక్రయిస్తున్నందుకు రూ.20 వేలు పెనాల్టీ



వరంగల్ టౌన్, ఫిబ్రవరి 12 ,మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ నగర పరిధి ఫోర్ట్ రోడ్ లో గల రెడ్ బకెట్ బిర్యానీ పాయింట్ యాజమాన్యానికి రూ.20 వేలు జరిమానా విధించినట్టు బల్దియా ముఖ్య ఆరోగ్యాధికారి డాక్టర్ రాజారెడ్డి తెలిపారు. బల్దియా శానిటేషన్ అధికారులు ప్లాస్టిక్ రైడ్ బృందం సంయుక్తం గా బుధవారం ఫోర్ట్ రోడ్ లోని రెడ్ బకెట్ బిర్యానీ పాయింట్ లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించిన నేపథ్యంలో ఫ్రిడ్జి లో నిల్వ ఉంచిన బిర్యాని గుర్తించడం జరిగిందని, అంతే కాకుండా అపరిశుభ్ర పరిస్థితుల్లో నిర్వహణ కొనసాగుతున్నట్లు గుర్తించి కమిషనర్ ఆదేశాల మేరకు పెనాల్టీ విధించినట్లు పేర్కొన్నారు. ఇదే తరహా విధానాలు పునరావృతం ఐతే సదరు దుకాణాల ట్రేడ్ లైసెన్సు రద్దు చేయడం జరుగుతుందని రాజిరెడ్డి తెలిపారు. కార్యక్రమం లో ఏం హెచ్ ఓ డా.రాజేష్ శానిటరీ ఇన్స్పెక్టర్ శ్యామ్ రాజ్ హెల్త్ అసిస్టెంట్ నరేష్ జవాన్ లు తదితరులు పాల్గొన్నారు.

# కళ్ళల్లో మిర్చి...రైతు కళ్ళల్లో కారం



మహబూబాబాద్ ప్రతినిధి పిబ్రవరి 12,మేజర్ న్యూస్ (సూర్య ): రాష్ట్రం లో మిర్చి ధర లు రోజు రోజుకూ పడిపోవడం తో రైతులు ఆవేదన చెండుతున్నారు. కలాల్లోని మిర్చి పంట రైతుల కంట కారం చల్లింది. తొలికోతలు పూర్తి కావడంతో మిర్చి బస్తాలతో మార్కెట్లు నిండుతున్నాయి. క్రితం సంవత్సరం తొలుత 24000 వేల ధర క్వింటాలు మిర్చి కి పలకడం తో రైతులు కొంత అమ్ముకుని, ధరలు పెరుగుతాయన్న ధీమాతో మరి కొంత పంట ను శీతల గోదాముల్లో నిల్వచేసుకున్నారు. క్రమేణా ధరలు పడిపోవడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. ఈ ఏడాది తొలుత 17 వేల రూపాయలు పలికిన తొలిసారి పంటచేత్తికొచ్చిన నెలరోజులవ్యవధిలోనే క్వింటాకు ధర రూ.పది నుండి పదనాలుగు వేలకు మించి పలకడం లేదు.దీనితో గత ఏడాది ఘనం గా ఉన్న ఈ ఏడాది అద్వాన్నంగా మారింది. మిర్చి సాగు చేసిన రైతులు ధరలు ఆశించిన స్థాయిలో లేకుండడంతో భవిష్యత్తులో ఇంకా పెరుగుతాయన్న ఆశతో కోల్ సోరేజీలలో నిల్వ పెట్టారు. ఒకవైపు నల్లి, వేరుకుల్లుడు వంటి తెగుళ్ళు చీడపీడలతో దిగుబడి అంతంత మాత్రం గానే వుంది.. సాగు చేసిన మిర్చి చేలల్లో కాయ కోతకు రావడం, క్రమ క్రమేణా ధరలు పతనమై పాతాళానికి పడిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. గత ఏడాది క్వింటా ధర రూ.21 వేల వరకు పలికింది. నెల రోజులుగా మిర్చి ధరలు ఒకే సారి పడిపోవడం తో అందుకు భిన్నం గా మారింది. ఈ సారి దిగుబడి అంతంత మాత్రమే ఉన్న పండించిన పంటకు ఆశించిన ధర లేకపోవడం తో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. కొత్తగా మార్కెట్లోకి వస్తున్న ఆయా రకాలను బట్టి ధరలు రూ.11 నుంచి రూ.13 వేల ధర రూ.10 వేల నుంచి రూ.12 వేలు, సీడ్ రకాలు రూ.8 వేల నుంచి రూ.10 వేల వరకు ధరలు పలుకుతున్నాయి. ధరలు పూర్తిగా దిగజారడంతో గతేడాది కోల్ స్టోరేజ్లో సరుకు నిల్వ చేసిన సరుకును రైతులు అమ్మలేక కొత్త పంటను భద్రపర్చ లేక తండ్లాడుతున్నారు. ఈ సారి మిర్చి సాగు చేసిన రైతుల పరిస్థితి మరింత అగమ్యగోచరంగా మారింది. అప్పులు తెచ్చి ఆరుగాలం శ్రమించి మిర్చి సాగు చేసిన రైతులు రోజురోజుకూ పతనమవుతున్న ధరలను చూసి లభోదిబో మంటున్నారు. ఆత్మ హత్యే శరణ్యం అంటున్నారు. పెట్టుబడికై పంటపై తెచ్చిన అప్పులు తీర్చే పరిస్థితి లేదని, అప్పుల ఊభిలో చిక్కుకున్నామని ప్రభుత్వాలు ఆదుకోవాలని రైతులు వాపోతున్నారు. ఎకరానికి 50వేల నుండి లక్ష రూపాయల వరకు పెట్టుబడి పెట్టామని అంటున్నారు. పెట్టుబడి బారెడు -దిగుబడి మూరెడు అన్న చందంగా ఉందని రైతులు కన్నీటి పర్యంతం అవుతున్నారు. జిల్లాలో పండించే మిర్చికి ఒక రకమైన డిమాండ్ ఉండేది. కానీ ఈ సారి పరిస్థితి అందుకు భిన్నంగా పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న విధంగా మారింది. మహబూబాబాద్, కురవి, డోర్నకల్, నరసింహులపేట పెద్దగూడూరు, నెల్లికుదురు తదితర మండల వరిధిలోని గ్రామాల రైతులు పంటను నిల్వ చేసుకునేందుకు కోల్ స్టోరేజీల బాట పడుతున్నారు. కొందరు ధరలు రోజు రోజుకూ దిగజారుతున్న చేసేదేమీ లేక ఉన్న ధరకే సరుకు అమ్ముకునేందుకు సిద్ధపడుతున్నారు. గతేడాది నిల్వ పెట్టిన రైతుల పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యిలా మారింది. ఈ ఏడాది సాగు చేసిన రైతుల పరిస్థితి మరీ దుర్భరంగా తయారైంది.

## పేరుకు జెండా పాట..
## మిగతాది అంతా వారిష్టమే....

మార్కెట్లో కమిషన్ల కక్కుర్తి తో పేరుకు జెండా పాట. మిగతాది అంతా వారిష్టరాజ్యం గా మారింది. దళారులు అధికారులు కుమ్మక్కయి గ్రేడింగ్ పేరుతో దోచుకుంటు అంతా రైతుకు శతగోపం పెడుతున్నారు. దీనితో వ్యాపారస్థుల దోపిడీ తార స్థాయికి చేరడం అడ్డు అదుపు లేకుండా పోయింది. ధరలపై అధికారులను రైతులు వాకబు చేస్తే నిల్వలు పెరగడం తోనే ధరలు తగ్గాయంటూ సాకులు చెబుతున్నారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత విజిలెన్సీ అధికారుల జాడ కనుమరుగైంది. లైసెనస్డ్ ఏజెంట్లు ఇష్టా రాజ్యంగా వ్యవహారిచడం తో బిల్ టు బిల్ పేరున పట్టీలా మాయాజాలం తో కోట్ల రూపాయలు చేతులు మారుతున్నాయి. ప్రక్షాళన జరగక పోతే దళారులు ఏజెంట్లు అధికారులు కుమ్మక్కయి పాడిందే పాటగా పెట్టిందే రేటుగా రైతులను నిలువుదోపిడీ చేస్తున్నారు. పండించిన పంటను ఇంటికి తీసుకుని రాలేక అమ్మలేక రైతుల దిగులు చెందుతున్నారు.



## మిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



ప్రజా ప్రభుత్వం లో రైతులకు పంగనామాలు. పెట్టుబడి సాయం, రుణమాఫీ అంతంత మాత్రమే.బి ఆర్ ఎస్ జిల్లా సీనియర్ నాయకులు బజ్జురి పిచ్చిరెడ్డి. మిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బి ఆర్ ఎస్ జిల్లా సీనియర్ నాయకులు బజ్జురి పిచ్చిరెడ్డి అన్నారు. ప్రజా ప్రభుత్వం లో రైతులకు పంగనామాలు తప్ప ఒరిగిందేమి లేదని అన్నారు. రైతు బంధు పేరుతో అందించే పెట్టుబడి సాయం, రుణమాఫీ కూడా అంతంత మాత్రమే నామ మాత్రం గా అమలు చేయడం తో రైతులను పట్టించుకునే నాథుడే లేడని అన్నారు.

## మార్కెట్ కు పంటను
## తీసుకెళ్లితే కాటికెళ్లినట్లే



రైతు మాలోత్ రమేష్. నేరడ మార్కెట్ కు పంటను తీసుకెళ్లితే కాటికెళ్లినట్లేనని రైతు మాలోత్ రమేష్ వాపోయాడు గత ఏడాది రెండున్నర ఎకరాలలో సాగుచేసి పండించిన కొంత మిర్చి పంటని కోల్ స్టోరేజీలో నిల్వ చేశానని పంట చేతి కందిన సమయంలో క్వింటా రూ.21 వేలకు అడిగారు. ఇంకా ధర పెరుగుతుందన్న ఆశతో నిల్వ ఉంచా. ఇప్పుడు అసలుకే ఎసరైందని పరిస్థితి అమ్మబోతే అడవి కొనబోతే కొరివి అన్న విధంగా ఉందని అన్నారు.



## మిర్చి రైతులను తక్షణమే ఆదుకోవాలి



బి ఆర్ ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోత్ రవినాయక్. మిర్చి రైతులను తక్షణమే ఆదుకోవాలని బి ఆర్ ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోత్ రవినాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . రాష్ట్ర ప్రభుత్వమే చొరవ తీసుకుని కేంద్ర ప్రభుత్వం తో ఎగుమతులపై సంప్రదింపులు జరిపి ఆదుకోవాలని ఇప్పటికే రైతులోకం అన్నామో రాంచంద్ర అంటూ అలమటిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరేతినట్లు గా వ్యవహారించడం సమంజసం కాదని అన్నారు.పండించిన మిర్చిపంటకు 25 వేల పై చిలుకు ధర నిర్ణయించక పోతే రైతులకు ఆత్మహత్యే శరణ్యం అవుతుందని అన్నారు.

## మద్దతు ధరకు ప్రభుత్వ సహకారం లేదు



భారీగా నష్టపోయాం. కూలీ కూడా గిట్టుబాటు కాదు.పెట్టుబడి బారేడు -దిగుబడి మురేడు. తెగుళ్ల నివారణకు వారానికి 2000పైగానే ఖర్చు. కరోనా కైనా మందుంది. తామర పురుగుకు, నల్లికి మందులేదు. ఆరంభం లో ఆశాజనకం. కోత సమయానికి తెగుళ్ల దెబ్బ మిర్చి రైతు దుబాకుల వెంకన్న. మోదుగుల గూడెంమద్దతు ధరకు ప్రభుత్వ సహకారం లేదని మోదుగుల గూడెం రైతు దుబాకుల వెంకన్న ఆవేదన చెందుతున్నాడు. మిర్చి పంట తో భారీ గా నష్ట పోయమని కూలీ కూడా గిట్టుబాటు కావట్లేదని రైతు వాపోయాడు. పెట్టుబడి బారేడు -దిగుబడి మురేడు అన్న చందం గా తెగుళ్ల నివారణకు వారానికి 2000పైగానే ఖర్చవుతుందని అన్నారు. కరోనా కైనా మందుంది. తామర పురుగుకు, నల్లికి మందులేదని చేసిన కష్టం పురుగు మందుల దుకాణాల్లో ఖాతాలకే సరిపోతుందని అన్నారు. ఆరంభం లో ఆశాజనకం గా ఉన్న కోత సమయానికి తెగుళ్ల దెబ్బతో పరిస్థితి అగమ్య గోచరం గా మారిందని అన్నారు.

## గిట్టుబాటు ధర కల్పించక
## రైతుల నడ్డి విరుస్తున్న ప్రభుత్వాలు



సి పి ఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లుసుధాకర్ రెడ్డి. పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల నడ్డి విరుస్తున్నాయని సి పి ఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లుసుధాకర్ రెడ్డి. అన్నారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నాఫెడ్, మార్ఫెడ్ తోని కనీస ధర నిర్ణయించాలని ప్రభుత్వలను డిమాండ్ చేస్తున్నారు. క్వింటాలుకు 20000 ధర నిర్ణయించకుంటే రైతులుతీవ్రంగా నష్టపోతారన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లు జరుగకూడదు

**జిల్లా అదనపు కలెక్టర్, డిప్యూటీ ఎన్నికల అధికారి జి సంధ్యారాణి**

**ఎన్నికల విధులకు నియమించబడిన పిఓ,ఓపిఓ శిక్షణ కు హాజరు**

**బ్యాలెట్ బాక్సులు తనిఖీ చేసుకోవాలి**

**పోలింగ్ కేంద్రాల్లో అధికారులు నిబంధనలకు లోబడి సజావుగా జరిగేలా చూడాలి**

వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి12 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్– ఖమ్మం–నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్,డిప్యూటీ జిల్లా ఎన్నికల అధికారి జి. సంధ్యారాణి అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వరంగల్– ఖమ్మం –నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల విధులకు నియమించబడిన పిఓ, ఓపిఓ ల శిక్షణ కార్యక్రమానికి హాజరై పలు సూచనలు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం జారీ చేసిన పిఓ హ్యాండ్ బుక్ ను సంపూర్ణంగా చదవాలని చెప్పారు.పిఓ,ఓపీవోలు వారికి కేటాయించిన విధుల ప్రకారం పోలింగ్ నిర్వహించాలన్నారు. పోలింగ్ కేంద్రంలో పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాను ప్రదర్శింప చేయడం, అభ్యర్థుల ఏజెంట్ల జాబితా పరిశీలన,ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ప్రకారం ఉదయం 8 నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించడం వంటి అన్ని అంశాల పట్ల పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. బ్యాలెట్ బాక్సులు ముందే తనిఖీ చేసుకోవాలని, పోలింగ్ కు ముందే ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్స్ లు తెరిచి చూపించాలని, అప్పుడే ఎన్నికలను పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు వారికి తెలుస్తుందని అన్నారు. డిక్లరేషన్ అలాగే పోల్ ప్రారంభం వంటి అంశాల పట్ల పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రం పరిధిలో శాంతిభద్రతలు,అలాగే పోలింగ్ కేంద్రంలోకి అనుమతించబడే వారి వివరాలు అన్నింటి పట్ల పిఓ,ఓపిఓ లు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రాధాన్యత క్రమంలో ఓటర్లు ఓటు వేయవలసి ఉంటుందని, ఇందుకు ఎన్నికల కమిషన్ అంగీకరించిన వైలెట్ కలర్ స్కెచ్ పెన్ మాత్రమే వాడాలని, ఈ విషయం ముందే ఓటర్లకు తెలియజేయాలని చెప్పారు.ఎన్నికలలో ఫారం –16 అత్యంత కీలకమని అన్నారు.బ్యాలెట్ పేపర్ కు సంబంధించి ఎలాంటి పొరపాట్లు లేకుండా తీసుకున్న బ్యాలెట్లు, ఓటింగ్ తర్వాత అప్పజెప్పే బ్యాలేట్ పేపర్ల విషయంలో తేడాలు లేకుండా చూసుకోవాలని, వినియోగించిన బ్యాలెట్లను సైతం సీరియల్ నంబర్ తో సహా వేసుకొని సమర్పించాలన్నారు. ఎన్నికలలో పిఓ డైరీ అత్యంత కీలకమని తెలిపారు.అలాగే స్టాట్యూరీ,నాన్ స్టాట్యూరీ కవర్లు పట్ల అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. ఎట్టి పరిస్థితులలో ఎన్నికల నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహించవద్దని పూర్తి జాగ్రత్తగా, అప్రమ త్తంగా ఉంటూ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా పిఓలు ఓపీవోలకు మాస్టర్ ట్రైనర్లు శిక్షణ నిర్వహించి వారిలో ఉన్న సందేహాలను నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి డిఆర్ఓ విజయలక్ష్మి,జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి, ట్రైనింగ్ నోడల్ అధికారి బాలకృష్ణ, సూపరిండెంట్ రంజిత్,ఎన్నికల శిక్షకులు,పిఓలు ఓపీవోలు పాల్గొన్నారు.







# హత్య మిస్టరీని ఛేదించిన పోలీసులు

## వివరాలు వెల్లడించిన ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్

పరకాల, ఫిబ్రవరి 12, మేజర్ న్యూస్ సూర్య, 2023 లో జరిగిన హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఈ మేరకు పరకాల పోలీస్ స్టేషన్ లో ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్ బుధవారం మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. 2023 జూన్ లో శాయంపేట మండలం ఆరెపల్లి గ్రామానికి చెందిన వాడికారి బొందమ్మ అస్తి పంపకాల్లో తన బిడ్డలకు ఆస్తి ఇవ్వకుండా నిందితుడు ఇంటి రాజిరెడ్డి అడ్డుపడుతున్నాడని నిందారోపణలు చేసింది. దీంతో పగ పెంచుకున్న రాజిరెడ్డి బొందమ్మను ఎలాగైనా అంతమొందించేందుకు కుట్ర పన్నాడు. ఈ క్రమంలో ఎవరూ లేని సమయంలో బొందమ్మను ఇంటికి పిలిపించుకున్న రాజిరెడ్డి ఆమె పై దాడికి పాల్పడ్డాడు. తీవ్రంగా గాయపడిన బొందమ్మ అక్కడికక్కడే మృతి చెందింది. దీంతో మృతదేహాన్ని ధర్మారం శివారులోని కెనాల్ వద్ద పడేసి ఆమె పై ఉన్న బంగారు నగలు తీసుకొని వెళ్లాడు. కాగా మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. శాయంపేట సిఐ రంజిత్ కుమార్, పరకాల సిఐ క్రాంతి కుమార్ టీమ్ లుగా ఏర్పడి నిందితుడిని పట్టుకున్నట్లు తెలిపారు. సీఐ లను , సిబ్బందిని ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్, పరకాల ఏసిపి సతీష్ బాబు లు సన్మానించి రివార్డ్ అందచేశారు. సమావేశంలో పరకాల ఎస్ఐ శి వకృష్ణ, దామెర ఎస్ఐ అశోక్, శాయంపేట ఎస్ఐ పరమేష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# టీఈఈ 1104 యూనియన్ 75 సంవత్సరాల వేడుకలు

## సంబరాలు జరుపుకున్న నాయకులు

గణపురంరూరల్, ఫిబ్రవరి 12 మేజర్ న్యూస్ సూర్య:తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ టీఈఈ 1104, 75 సంవత్సరాల వేడుకలు బుధవారం కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం కేటిపిపి లో ప్లాటినం జూబ్లీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు (1950 – 2025)పూర్తి చేసుకున్న సందర్భంగా కేటీపీపీ కార్మికులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్మికుల సమక్షంలో యునియన్ జెండా౽ ఎగురవేసి౽కేక్ కట్౽ చేసి శుభాకాంక్షలు తెలిపారుఈ సందర్భంగా సభాధ్యక్షులు రీజినల్ ప్రధాన కార్యదర్శి జిఎస్.కనకరాజు ఆద్వర్యంలో అధ్యక్షులు ఊరుగొండ సమ్మయ్య లు మాట్లాడుతూ 75 సంవత్సరాలు గా కార్మికుల పక్షాన పోరాడే యూనియన్ 1104 మాత్రమేనని ఎలాంటి రాజకీయ పార్టీలకు అనుబంధం లేకుండా పూర్తి ఇండిపెండెన్స్ యూనియన్ అన్నారు కెటిపిపిపి ఓ అండ్ ఎం కార్మికులకు గానీ ఆర్టిజన్ కార్మికులకు గానీ ప్లాంట్ లో డ్యూటీ పరమైన సమస్యలు వచ్చిన సందర్భంగా సమస్యలు న్యాయపరమైనవి ఐతే తప్పకుండా 1104 యూనియన్ ను సంప్రదించాలని తప్పకుండా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని ధర్మం న్యాయం పట్ల పోరాడే ఏకైక యూనియన్ 1104 యూనియన్ మాత్రమేనని మమ్మల్ని నమ్మి మా యూనియన్ లోకి వచ్చినవారికి వెన్నంటి ఉంటామని మీ సమస్యలను మా సమస్యలుగా భావించి అవసరమైతే రాష్ట్ర కమిటీ దృష్టికి ద్వారా కేంద్ర కమిటీ దృష్టికి తీసుకెళ్ళి సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ జెన్ కో ఉపాధ్యక్షులు వంగ. కుమారస్వామి. వర్కింగ్ ప్రెసిడెంట్ తుల. శ్రీనివాస్. జెన్ కో ఆర్గనైజింగ్ సెక్రటరీ ముక్తీశ్వర్ జెన్ కో అసిస్టెంట్ సెక్రటరీ అల్గం సంపత్ కుమార్.అడిషనల్ సెక్రటరీ.దొడ్డ. అనంత రామయ్య.రీజినల్ ఉపాధ్యక్షులు పాతూరి. తిరుపతి. జెలెందర్ అసిస్టెంట్ సెక్రటరీ రవీంద్ర చారి కూన్ సింగ్ అంకం సురేష్ చంద్రమౌళి. ఆర్గనైజింగ్ సెక్రటరీలు దవర్ల సురేష్ మేకల. రమేష్. నరేందర్ ఎల్ల స్వామి గురువయ్య వసంత. అనిత. శోభ.శిరీష . సరస్వతి.తదితరులు పాల్గొన్నారు.





# మండమెలిగే మేడారం వెలిగే





మొదటి పేజీ తరువాయి..

జరుగు మహాజాతర లను పురస్కరించుకొని జరిగే తంతు కార్యక్రమం రాత్రి జరిగింది. గురువారం ఉదయం పూజారుల కుటుంబాల సభ్యులు చుట్టాలు బంధువులు గత మహా జాతరలో మొక్కులు చెల్లించుకోలేని వారందరూ నేడు అమ్మవారికి పసుపు, కుంకుమలతో పాటు బెల్లం సమర్పించి మొక్కులు సమర్పించుకున్నారు. ఏటపోతులతో, కోడిపుంజుల తో దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదం పొందుతారు. అంతేకాకుండా బయక్క పేట, మేడారంలో జరిగే మహా జాతర లాగా దేవరగట్టు నుంచి బయట సమ్మక్క గద్దెల వద్దకు కుంకుమ భరణి రూపంలో గల దేవతను డోలు వాయిద్యాలతో తీసుకువచ్చి గురువారం రాత్రి అంతా పండుగ నిర్వహించే ఆచారం ఆ గ్రామంలో జరుగుతుంది. మినీ జాతరకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఆది దేవతలకు మొక్కులు చెల్లించుకుని ఆశీర్వాదం పొందుతున్నారు. గ్రామాలలో ప్రభుత్వం తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు తదితర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశారు. మేడారంలో తాత్కాలిక వైద్య శిబిరం తో పాటు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. విద్యుత్, ఆర్టిసి తదితర సౌకర్యాలను భక్తుల సౌకర్యార్థం కల్పించారు.



భక్తులు అధిక సంఖ్యలో



తరలివస్తు అమ్మవారు కృపకు పాత్రులు అవుతున్నారు.






బుధవారం వివిధ ప్రాంతాల నుంచి







## మేడారం మినీ జాతరలో...

# తల్లులకు ప్రణమిల్లుతున్న భక్తజనం

మేడారం/ములుగురూరల్, ఫిబ్రవరి 12 ( మేజర్ న్యూస్ సూర్య) : గిరిన ఆరాధ్య దేవతలైన మేడారం సమ్మక్క - సారలమ్మ మినీ జాతరలో మొదటి రోజు భక్తులు భారీ సంఖ్యలో చేరుకొని అమ్మవార్లను దర్శించు కున్నారు. ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిని మేడారం జాతర ప్రతీ రెండేళ్ళకోసారం అత్యంత వైభవంగా జరిగే విషయం తెలిసిందే అయితే మినీ జాతరకు కూడా ఈ సారి భక్తులు భారీగా చేరుకుంటున్నారు. సమ్మక్క- సారమ్మ గద్దెల ప్రాంగణమంతా భక్తులతో నిండిపోయి కళకళ లాడుతోంది. గద్దెల చుట్టూ ఉన్న క్యూ లైన్ బారికేడ్లన్నీ నిండిపోయాయి. మేడారం వనదేవతల మండమెలిగే పండుగా (మినీ జాతర) సందర్భంగా సమ్మక్క సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజు గద్దెలను దర్శించుకునేం దుకు వివిధ ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. జంపన్నవాగు వద్ద అమర్చిన నల్లాలకింద్ స్నానాలు ఆచరించి, కళ్యాణకట్టలో తలనీలాలు సమర్పించి సమ్మక్క సారలమ్మ పూనకాలతో తల్లులకు జేజేలు పలుకుతూ గద్దెలవద్దకు చేరుకున్నారు. దేవాదాయ శాఖ ఏర్పాటు చేసిన క్యూ లైన్ల ద్వారా భక్తులు పోలీసు భద్రత నడుమ అమ్మవార్లకు పూలు, పండ్లు, పసుపు, కుంకుమ, చీర సారె, ఎత్తుబంగారం సమర్పించి ముక్కులు చెల్లించుకుంటున్నారు. మొన్నటి దాకా పంట





పొలాలతో, పచ్చని బయళ్ళతో కళకళలాడిన మేడారం నేడు లక్షలాదిమంది భక్తులతో కిటకిటలాడుతూ దర్శనమిస్తుంది. అధికారులు అన్ని వసతులు కల్పించామని చెప్పినప్పటికీ లోటు కనిపిస్తున్నదని భక్తులు చెబుతున్నారు.

### ఈ సారి పూజలు మాత్రమే..

గిరిజన సాంప్రదాయం ప్రకారం అమ్మవార్లను ప్రతీ రెండు సంవత్సరా లకొకసారి మాఘశుద్ధ పౌర్ణమి రోజున గద్దెలపై ప్రతిష్ఠచేసి అమ్మవార్లను దర్శించుకునే అవకాశాన్ని భక్తులకు కల్పిస్తారు. అయితే ఇప్పుడు జరిగే జాతరలో అమ్మవార్లను గద్దెలపైకి తీసుకురారు. అమ్మవార్లు కొలువై ఉన్న ఆలయాలను, సామాగ్రిని శుభ్రపరిచి, మండమెలిగే పండుగను నిర్వహించి ప్రత్యేక పూజలు చేస్తారు. అయితే పెద్ద జాతరకు వెళ్లొచ్చిన భక్తులు మినీ మేడారం పేరుతో ఇంటిలోనే అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. అయేతే ఈ సారి మినీ జాతరకు సైతం తెలుగు రాష్ట్రాలతోపాటు చత్తీస్ ఘడ్, మహారాష్ట్ర, ఒరిస్సా, కర్ణాటక రాష్ట్రాలనుండి కూడా మహా మేడారం తరాహాలోనే భక్తులు వచ్చి అమ్మవార్లను దర్శించుకొని తరిస్తున్నారు.

### వాగువద్ద నల్లాల కిందనే స్నానాలు

మినీ జాతర నిర్వహణకు ప్రభుత్వం రూ.5.30కోట్ల నిధులతో భక్తులకు సౌకర్యాలు కల్పించామని అధికారులు తెలుపగా మంచినీరు, మరుగుదొడ్ల విషయంలో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తల్లులను దర్శించుకునే ముందు జంపన్నవాగులో స్నానమాచరించడం ఆచారం కాగా వాగులోకి నీరు విడిచిపెట్టలేదని భక్తులు ఆరోపిస్తున్నారు. వాగువద్ద ఏర్పాటు చేసిన నల్లాల వద్దే స్నానం ఆచరించడం జరుగుందని భక్తులు తెలిపారు.







## వర్షాకాలంలో వచ్చే వరదలపై అప్రమత్తంగా ఉండాలి: ఎన్‌డిఆర్ఎఫ్

కాళేశ్వరం ఫిబ్రవరి 12 (మేజర్ న్యూస్ సూర్య) : వర్షాకాలంలో వచ్చే వరదలపై అప్రమత్తంగా ఉండాలని ఎన్ డి ఆర్ ఎఫ్ టీం కమాండర్ ఇన్స్ట్రక్టర్ సుశాంత్ కుమార్ బెహరా అన్నారు. కాళేశ్వరం గ్రామపంచాయతీ లో స్పెషల్ ఆఫీసర్ తాసిల్దార్ రాథోడ్ ప్రహ్లాద్ ఆధ్వర్యంలో వర్షాకాలంలో వచ్చే వరదలపై అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించి డెమో ద్వారా ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ప్రసాద్, గ్రామ పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ,ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం బి. గోవిందరావు, ప్రసాద్ రావు, ముని బాబు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# గీసుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డి.ఎం.హెచ్.ఓ



## వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి

## పల్లె దవాఖానాలను ప్రజలు వినియోగించుకోవాలి

## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలి

## జిల్లా వైద్యాధికారి బి.సాంబశివరావు

గీసుగొండ ఫిబ్రవరి 12 మేజర్ న్యూస్ (సూర్య): వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని వరంగల్ జిల్లా వైద్యాధికారి బి.సాంబశివ రావు అన్నారు. మంగళ వారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.సాంబశివరావు వరంగల్ బస్తి దావాఖాన క్రిస్టియన్ కాలనీ,గీసుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బంది ప్రజలకు నాణ్యమైన వైద్యం అందిస్తూ సమయపాలన పాటించాలని సూచించారు.ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని,మాతా శిశు సంరక్షణ,ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు,వ్యాధి నిరోధక టీకాలు, అందించాలని తెలిపారు.సంక్రమిత వ్యాధులు,అసంక్రమిత వ్యాధుల నిర్ధారణ పరీక్షలు చేయించి తగు చికిత్సలు అందించాలని అన్నారు.ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాలని,ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే వైద్య సిబ్బంది ద్వారా తగు చికిత్సలు తీసుకోవాలని సూచించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,పల్లె దవఖానాలు ప్రజల ఆరోగ్య అవసరాలకు నిర్మించారని,సిబ్బంది సమయపాలన పాటించాలని, ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని,సమయపాలన పాటించని ఉద్యోగులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ అరుణ్ కుమార్,డాక్టర్ వేదవి,డెమో అనిల్ కుమార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# మైనింగ్ లో మా వాడటం మాకు ఇవ్వాలి



## స్టోన్ కట్టర్ అసోసియేషన్ కు ఏకగ్రీవ ఎన్నిక

## అధ్యక్షులుగా బొడ్డు భాస్కర్

ధర్మసాగర్ ఫిబ్రవరి 12 (మేజర్ న్యూస్): ధర్మసాగర్ మండలంలోని మైనింగ్ అధికారులు మా వాటాను మాకు ఇవ్వాల్సిందిగా స్టోన్ కట్టర్ అసోసియేషన్ నాయకులు కోరారు. ధర్మసాగర్ మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్షులుగా బొడ్డు భాస్కర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచిన స్టోన్ కట్టర్ అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేయడంతో పాటు ప్రభుత్వం మా వాటాను మాకు ఇవ్వాలని వారు కోరారు. వారసత్వంగా వస్తున్న హరిజన స్టోన్ కట్టర్ అసోసియేషన్ కు జిల్లా కోపరేటివ్ అధికారి సత్యానంద్ ఎన్నికల నిర్వహించగా భాస్కర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.941-ఎస్ ఆర్ రిజిస్ట్రేషన్ పై మీరు సంఘం నడిపించబడుతుందని ఆయనకు తెలిపారు. వారసత్వం గా వస్తున్న ఈ సంఘానికి నిర్వహించడం పరిపాటి అని ఎన్నికల అధికారి తెలిపారు.

బొడ్డు భాస్కర్ ను అధ్యక్షునిగా ఎన్నిక చేయగా, ఉపాధ్యక్షులుగా బొడ్డు రణధీర్, కార్యదర్శిగా ధార పేతురు, డైరెక్టర్లుగా బొడ్డు అశోక్, చిలుక రాఘవులు, రాజారపు మరియ ను ఏకగ్రీవంగా నియమించినట్లు అధికారులు తెలిపారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం



గీసుగొండ ఫిబ్రవరి 12 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని ఎలుకుర్తి గ్రామానికి చెందిన మిట్టపెల్లి రాజేశ్వరి,పులిచేరి సారమ్మ,గీసుగొండ గ్రామానికి చెందిన ఇనుముల పోశయ్య అనారోగ్య కారణాలతో చనిపోయారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు వారి కుటుంబాలను పరామర్శించారు.కాగా కాంగ్రెస్ నాయకులు,ప్రజా సేవకులు అల్లం బాలకిషోర్ రెడ్డి పంపిన రూ.15 వేలను 5వేల చొప్పున బాధిత కుటుంబాలకు జిల్లా కాంగ్రెస్ నాయకులు వీరగోని రాజ్ కుమార్,నాయకులు అల్లం మర్రెడ్డి అందచేశారు.కార్యక్రమంలో తుప్పరి ఉదయ్ ,బొడిగె శోభన్ బాబు,గుడిపెల్లి ఇంద్రసేనారెడ్డి,శిరిషె శ్యాం సుందర్, తిప్పారపు రవిందర్,బోయిని శ్రీను,ఐలోని జేపాల్, రక్కి రెడ్డి శ్రీను,వలిగె ప్రసాద్,ఎకంబ హన్మంతరావు,అల్లం శ్రీను, నారాయణ రెడ్డి,డేగల రాజు,నాగరాజు, వెంకటేష్, సుదర్శన్, సురేష్,జనార్ధన్,సునీల్ ,శంకర్,తదితరులు పాల్గొన్నారు.

# చింతం సదానందంకు పరామర్శ..



గీసుగొండ ఫిబ్రవరి 12 మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చింతం సదానందం తల్లి వెంకటలక్ష్మి ఇటీవలే మరణించగా తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్,పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముద్దసాని సహోదర్ రెడ్డి వెంకట లక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి సదానందంను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మృతుల కుటుంబాలకు కొమ్ము శ్రీకాంత్ ఆర్థిక సహాయం



గీసుగొండ ఫిబ్రవరి 12 మేజర్ న్యూస్ (సూర్య)మనుగొండ గ్రామానికి చెందిన యంబాడి సారమ్మ,గూడూరు నారాయణ ఇటీవల మృతిచెందారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబాలను కాంగ్రెస్ మండల నాయకులు కొమ్ము శ్రీకాంత్ పరామర్శించి ఒక్కరికి రూ.5వేల చొప్పున రూ.10 వేలు ఆర్థికసాయం అందచేశారు.ఆయన వెంట మనుగొండ గ్రామ పార్టీ అధ్యక్షులు కందికొండ రాజు,ఉపాధ్యక్షులు యంబాడి రాజమౌళి, మర్రి కోటిలింగం,మర్రి చేరాలు,గుర్రం రవి,గోపతి రాము, మూగల సూరయ్య,మర్రి పెద్ద ఎల్లయ్య, మర్రి యాదగిరి,పేర్ల మిథున్,కాగిత. అఖిల్,పేర్ల ఐలయ్య,పేర్ల సాంబయ్య, చాపర్తి రమేష్ ,చాపర్తి శ్రవణ్,చాపర్తి సమ్మయ్య,బిజెపి పార్టీ నాయకులు ఎంబాడి నరసింహ స్వామి,ఎంబాడి. సారంగం,ఎంబాడి ప్రభాకర్,ఎంబాడి స్వామి,గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 'మున్నూరుకాపు' జనాభా తగ్గించడంలో

# రాజకీయ పార్టీల రహస్య ఎజెండా!

**బీసీ డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఒక చిత్తు కాగితం**

**మార్చి 9న కులగణన రణభేరి నిర్వహిస్తాం:**

**'మున్నూరుకాపు'సంఘం పూర్వ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కటకం పెంటయ్య**



మంగపేట,ఫిబ్రవరి 12, సూర్య (మేజర్ న్యూస్):రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన కులగణన కార్యక్రమంలో బీసీ జనాభా తగ్గింపు తో పాటు, మున్నూరుకాపు ప్రజల సంఖ్య ను లెక్కింపు లో పూర్తిగా తగ్గించి రాజకీయ రహస్య అజెండా అమలు చేసారని మున్నూరుకాపు సంఘం పూర్వ వరంగల్ జిల్లా అధ్యక్షులు కటకం పెంటయ్య పటేల్ ఆరోపించారు. బుధవారం మంగపేట మండల కేంద్రంలో ని మున్నూరుకాపు సంఘం మండల ముఖ్య కార్యకర్తల ఆత్యవసర సమావేశం ఆ సంఘం మండల అధ్యక్షులు జగదాబి సాంబశివరావు పటేల్ అధ్యక్షతన నిర్వహించగా కటకం పెంటయ్య, మున్నూరు కాపు సంఘం ములుగు జిల్లా కన్వీనర్ పిట్టల మధుసూదన్ పటేల్ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఒక తప్పుల తడక అని, అదొక చిత్తు కాగితంతో సమానమని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైకోర్టు సిట్టింగ్ జడ్జి లేదా రిటైర్డ్ జడ్జితో డెడికేషన్ కమిషన్ వేస్తే ప్రయోజనం ఉండేదని, కానీ ప్రభుత్వం రిటైర్డ్ ఐఏఎస్ ను నియమించిందన్నారు. ప్రభుత్వానికి బీసీ డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఇచ్చిన నేపథ్యంలో ఇప్పటికే బీసీ కులగణన విషయంలో తప్పుల మీద తప్పులు చేసిన రాష్ట్ర ప్రభుత్వం..బీసీ డెడికేటెడ్ కమిషన్ విషయంలో మరోసారి తమకు చిత్తశుద్ధి లేదని నిరూపించుకుందని ఆరోపించారు. మున్నూరుకాపు సంఘం మంగపేట మండల అధ్యక్షులు,జగదాబీ సాంబశివరావు పటేల్, ఉపాధ్యక్షులు మేడ ఆదినారాయణ పటేల్ లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్లో చెప్పినట్టు 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ,మున్నూరుకాపు సంఘం ప్రజలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి అసెంబ్లీలో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. రెండు,మూడు రోజుల్లో ప్రభుత్వం స్పందించకపోతే, మార్చి 9న బీసీ కులగణన రణభేరి పేరిట 'చలో హైదరాబాద్ లక్షలాది మంది బీసీలతో నిర్వహిస్తామని పేర్కొన్నారు.,అలాగే మున్నూరుకాపు ప్రజల జనాభా ను 40 లెక్క ను బారసా ఎస్.కె.ఎస్ సర్వే లో 30 లక్షల కు తగ్గించారని,దానిని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ సమీకరణాలు, రహస్య ఎజెండా తో 15 లక్షలకు పూర్తిగా తగ్గించారని వారు ఆవేదన, ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై రాష్ట్రంలో ప్రతీ గ్రామంలో ని రచ్చ బౌడల వద్ద మున్నూరుకాపు ప్రజలు,సంఘాలు చర్చలు పెట్టాలని వారు పిలుపునిచ్చారు. త్వరలో 30 లక్షల మంది మున్నూరుకాపు ప్రజలతో రాష్ట్ర రాజధాని లో 'రణభేరి-యుద్ధభేరి' మోగిస్తామని, సి.ఎం ఇంటిని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. అదేవిధంగా త్వరలో రాష్ట్రంలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులనే గెలిపించాలని వారు పిలుపునిచ్చారు. బీసీ కులగణనతో ఏర్పడిన గందరగోళ పరిస్థితులపై ఇప్పటికే ప్రభుత్వ పెద్దలతో చర్చించామని, దానిపై సీఎం దృ ష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కేశవరావు హామీ ఇచ్చారన్నారు . కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ వైర్ తో చాపల వేటకు వెళ్లిన దుండి ఉప్పలయ్య కరెంట్ షాక్ తో మృతి

**ఎస్ఐ మాలోత్ సురేష్**



నర్సింహులపేట ఫిబ్రవరి 12 సూర్య మేజర్ న్యూస్. కరెంట్ వైర్ తో చాపల వేటకు వెళ్లిన దుండి ఉప్పలయ్య కరెంట్ షాక్ తో మృతి. ఎస్ఐ మాలోత్ సురేష్. మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన దుండి ఉప్పలయ్య(45) గ్రామానికి సమీపంలో ఉన్న వెంకమ్మ చెరువు మత్తడి దగ్గరలోని ఓ గుంతలో కరెంట్ తో చేపలు పట్టే క్రమంలో కరెంట్ వైరుకు ఉన్న డ్యామేజి సరిగా చుసుకోక పోవడం వల్ల షాక్ గురి కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని భార్య మంజుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు. మృతునికి ఇద్దరు కుమారులు ఉన్నారు.

## మొక్కజొన్న పంటలో పేనుబంక

గీసుగొండ ఫిబ్రవరి 12 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని మొగిలిచర్ల గ్రామంలో డిజిటల్ క్రాప్ట్ సర్వేను మండల వ్యవసాయాధికారి పి.హరిప్రసాద్ బాబు పరిశీలించారు.అనంతరం మొక్కజొన్న పంట క్షేత్రాలను పరిశీలించి పేనుబంక ఆశించిన పంటలు గుర్తించి రైతులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు మొక్కజొన్న పంటల్లో పంట చుట్టూ కలుపు మొక్కలు లేకుండా చూసుకోవాలని,అవసరానికి మించి యూరియా వినియోగాన్ని తగ్గించుకోవాలన్నారు.మొక్క బెట్ట పరిస్థితులు ఎదుర్కోకుండా అవసరం మేరకు నీరు పెట్టాలని,ఉధృతి అధికంగా





ఉన్నట్లయితే 400 నుంచి 500 ఎంఎల్ డైమిథోయేట్ 30ఈసి మందులు ఒక ఎకరా పంటపై పిచికారి చేసుకోవాలని సూచించారు.రైతులు పేనుబంక విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,ఉష్ణోగ్రతలు 30ఓ దాటితే పెనుబంక దానికదే అంతరించిపోతుందని అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



మంగపేట, ఫిబ్రవరి 12, సూర్య(మేజర్ న్యూస్): రోడ్డు ప్రమాదంలో మండలానికి చెందిన వ్యక్తి మృతి చెందిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు గ్రామస్తుల కథనం ప్రకారం మండలంలోని రమనక్కపేట గ్రామానికి చెందిన అంగిడి నాని (32) ద్విచక్ర వాహనంపై తన స్నేహితునితో కలిసి మంగళవారం రాత్రి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు వెళ్లి వస్తున్న క్రమంలో దుగినేపల్లిలోని ప్రధాన రహదారి ప్రక్కనే ఉన్న మోరీని డీ కొనడంతో అక్కడికక్కడే మృతి చెందినట్టు తెలిపారు. మృతునికి భార్య మీనా, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. నాని మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కడియం శ్రీహరిదే గెలుపు



## నియోజకవర్గ అభివృద్ధి కడియం శ్రీహరి తోనే సాధ్యం

### విలేకర్ల సమావేశం లో మాట్లాడుతున్న మండల అధ్యక్షుడు కత్తి సంపత్

వేలేరు :ఫిబ్రవరి 12 సూర్య న్యూస్ : ఎప్పుడు ఉప ఎన్నికలు వచ్చినా కడియం శ్రీహరిదే గెలుపని మండల అధ్యక్షులు కత్తి సంపత్ అన్నారు. బుధవారం వేలేరు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కత్తి సంపత్ ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో తాను మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కొరకు అధికార కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై ప్రతి పక్షాలు అవాక్కులు చెవాక్కులు పేలుతున్నాయని అన్నారు.ఎదో జరుగుతుందని అనుకునే వారి ఆశలు అడియాశలుఅవుతాయని పేర్కొన్నారు.కడియంను ప్రజలు ఎమ్మెల్యే గా గెలిపించింది బీఆర్ఎస్ పార్టీ బిక్షతో కాదని ఆయన నీతి నిజాయితీ చూసి గెలిపించారని అన్నారు.ఎమ్మెల్యే పార్టీ మారినా కూడా నియోజకవర్గ ప్రజలతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే కడియం కావ్యను ఆశీర్వాదించి పార్లమెంటు ఎన్నికల్లో 1 లక్ష 50 వేల పై చిలుకు ఓట్ల మెజారిటీతో గెలిపించిన విషయం ప్రతి పక్షాలు మరిచిపోయి మాట్లాడడం హాస్యాస్పదమ్మన్నారు.గతంలో రాజయ్య తెలంగాణ సెంటిమెంటుతో గాలిలో గెలిచాడని నియోజకవర్గానికి ఆయన చేసిన అభివృద్ధి ఏమిలేదని విమర్శించారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరిదేవాదుల సృష్టికర్త అని నియోజకవర్గ అభివృద్ధికి వందల కోట్ల నిధులు తీసుకువచ్చిన ఘనత ఆయనకు దక్కుతుందన్నారు. గతంలో ఇన్ని కోట్ల నిధులు ఎవరు కూడా తీసుకువచ్చిన దాఖలాలు లేవని అన్నారు.మచ్చ లేని వ్యక్తి కాబట్టి ఆయన అపార అనుభవం అవసరమనే ఉద్దేశ్యంతోనే సీఎం రేవంత్ రెడ్డి అలాగే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కడియంను తమ పార్టీలోకి ఆహ్వానించడం జరిగిందన్నారు.గతంలో ప్రతిపక్షమనేది లేకుండా చేసి పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించింది కేసీఆర్ అని ఇప్పుడు బీఆర్ఎస్ నాయకులు పార్టీ ఫిరాయింపులపై సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు.ఏది ఏమైనా కాంగ్రెస్ కార్య కర్తలమంతా కడియం వెంటే ఉంటామన్నారు. పార్టీ కార్యక్రమాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న వ్యక్తులను వేలేరు మండల కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జ్ మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి మరియు మాజీ జడ్పీటీసీ కీర్తి వెంకటేశ్వర్లను పార్టీ నుండి బహిష్కరించడం జరిగిందని తెలిపారు. ఇంకా పార్టీకి వ్యతిరేకంగా పని చేస్తున్న నాయకులు ఎవరైనా ఉంటే దయచేసి వెళ్లిపోవచ్చని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో సద్దాం ఉస్సేన్ కేశిరెడ్డి సమ్మిరెడ్డి, బిల్లా యాదగిరి, లక్ష్మన్ నాయక్,సంపత్, బొజ్జ సమ్మయ్య యాదవ్,గోదల రాజిరెడ్డి, బొజ్జ రవీంద్ర యాదవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పది పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలి

**-డిఈఓ పాణిని**



మంగపేట, ఫిబ్రవరి 12, సూర్య(మేజర్ న్యూస్):పది పరీక్షలకు విద్యార్థులను సిద్ధంగా చేయాలని ములుగు డిఈఓ పాణిని అన్నారు. బుధవారం ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలోని జడ్పి హెచ్ ఎస్ పాఠశాలను మరియు కేజీబివి పాఠశాలను డిఈఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా అని ఆడిగితెలుసుకున్నారు. విద్యార్థులకు స్పెషల్ క్లాసులు నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతీ రోజు సాయంత్రం స్నాక్స్ అందించాలని తెలిపారు. ఆయన వెంట ఎంఈఓ మేనక మరియు ఉపాధ్యాయులు ఉన్నారు.

## ప్రారంభమైన నాగులమ్మ మహ జాతర

**తరలివచ్చిన భక్తులు**

**నేటితో ముగియనున్న జాతర ఉత్సవం**




మల్లూర్, ఫిబ్రవరి 12 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని కొయ్యూరు గ్రామ పంచాయతీ పరిధిలోని పీవీ నగర్ సమీపంలోని కోయకుంట్ల నాగులమ్మ మహాజాతర బుధవారం అంగరంగ వైభవంగా ఘనంగా ప్రారంభమైంది. మహాజాతరకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చి దర్శించుకున్నారు. తమ పిల్లా పాపలను, పాడి పంటలను చల్లగా కాపాడాలని వేడుకుని పూలు, పండ్లు, కొబ్బరి కాయలతో కానుకలు సమర్పించారు. కాగా నేటి తో మహ జాతర ముగియనున్నది. నేడు జరిగే జాతరకు జనం భారీగా తరలి వచ్చే అవకాశం ఉంది.

## రడం భరత్ జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు



గీసుగొండ ఫిబ్రవరి 12 మేజర్ న్యూస్ (సూర్య): జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు,కొండా దంపతుల అనుచరుడు రడం భరత్ పుట్టిన రోజు సందర్భంగా ఆయన అభిమానులు,కార్యకర్తలు పలు సేవాకార్యక్రమాలు నిర్వహించారు.గీసుగొండ జెడ్.పి.పి.ఎస్.ఎస్ హైస్కూల్ లో పదో తరగతి విద్యార్థిని,విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ ,పెన్నులు అందచేశారు. ఎలుకుర్తి హవేలీలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్ ఆధ్వర్యంలో 20 మంది వితంతువులకు చీరలు,పండ్ల పంపిణీ చేశారు. వంచనగిరి గ్రామంలో కార్తీక్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ, పేర్ల శ్రవణ్ ఆధ్వర్యంలో సహస్ర ఫౌండేషన్ లో 50 మందికి పొలబోయిన సాకేత్ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ దగ్గర అన్నదానం నిర్వహించారు.

# జేఈఈ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఆర్డిఎఫ్ విద్యార్థులు

పర్వతగిరి (ఫిబ్రవరి 12) సూర్య న్యూస్: జనవరి నెలలో జరిగిన జేఈఈ మెయిన్స్ పరీక్షలో ఆర్ డి ఎఫ్ –వనిత అచ్యుత పాయ్ విద్యాలయ జూనియర్ కళాశాల నుండి సుమారు 30 మంది విద్యార్థులు పరీక్ష వ్రాసి తమ అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఏ జనార్ధన్ తెలిపారు. రామవత్ సుమన్ 78.65 , జటోతు వెంకటేష్ 75.04 మరియు సిరి చందన 74.98 పర్సంటైల్ సాధించినట్లు తెలిపారు .ఈ సందర్బంగా వీరిని ఉద్దేశించి ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థుల క్రమశిక్షణ, తల్లిదండ్రులు మరియు ఆర్ డి ఎఫ్ మేనేజ్మెంట్ ల సహకారం, ఉపాధ్యాయుల సరియైన ప్రణాళికతో ఈ విజయం సాధ్యమైనట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఏ. రాజు, అధ్యాపకలు రాంబాబు, సంతోష్, మహేశ్వర్, సుధాకర్, సైదులు,





జయశంకర్, శ్రీనివాస్, సతీష్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ రమవత్ సుమన్ ఇంటర్ సెకండ్ ఇయర్ ఏం పీ సి చదువుతున్నాను. మాది పర్వతగిరి మండలం సీత్యా తండ ఈ మారు మూల ప్రాంతా కల్లెడ లో జేఈఈ మెయిన్స్ కోచింగ్ శిక్షణ ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది. నేను ఆర్ డి ఎఫ్ విద్యార్థిని అని తెలుపుటకు సంతోషిస్తున్నాను. మాకు చదువు కోవడానికి కావలసిన అన్ని వసతులను కల్పించిన యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ఉపాధ్యాయుల సహకారంతో మరియు తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఈ విజయం సాధ్యమైంది. నేను బాగా చదివి ఒక సైంటిస్టు కావలని ఉంది. అని అన్నారు.

### శ్రీ మహాదేవ్ స్వీట్ హౌస్ ను ప్రారంభించిన మాజీ ఎంపీపీ ఓలం చంద్రమోహన్

### కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు

### కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్



కేసముద్రం,ఫిబ్రవరి 12, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మున్సిపాలి టీలోని పొట్టి శ్రీరాములు సెంటర్ లో శ్రీ మహదేవ్ స్వీట్ హౌస్, టిఫిన్ సెంటర్ ను మంగళవారం కేసముద్రం మండల మాజీ ఎంపీపీ ఓలం చంద్రమోహన్ ముఖ్య అతిథిగా పాల్గొని, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రమోహన్ మాట్లాడుతూ...ప్రజల అభిరుచులకు తగ్గట్టుగా నాణ్యమైన రుచికరమైన స్వీట్ లను అందించా లన్నారు. ఉప్పరపల్లి రోడ్ లో ఏర్పాటు చేసిన ఈ స్వీట్ హౌస్ ను మండల ప్రజలు వినియోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుగులోత్ వీరు నాయక్, మార్కెట్ డైరెక్టర్ ఎండి అయూబ్ ఖాన్,నర్సింగం వేంకటేశ్వర్లు,మహేశ్వరచారి,బండారు గోపీనాథ్, మహమ్మద్ నవాజ్ అహ్మద్,కిరణ్,తారాసింగ్ తదితరులు పాల్గొన్నారు.

### జామ్లు నాయక్ పార్థీవ దేహాన్ని సందర్శించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు



కేసముద్రం,ఫిబ్రవరి 12, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం అర్పణపల్లి గ్రామపంచా యతీ పరిధిలోని కిష్టాపురం తండాకి చెందిన గుగులోత్ జామ్లు నాయక్ మృతిచెందగా విషయం తెలుసుకున్న కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, సింగిల్ విండో మాజీ చైర్మన్ బండారు వెంకన్న, సీనియర్ నాయకులు బండారు దయాకర్, వేముల శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ మహమ్మద్ అయూబ్ ఖాన్ తో కలిసి జామ్లు నాయక్ పార్థివ దేహాన్ని సందర్శించి పూల మాలవేసి నివాళు లర్పించి, మృతుని కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని వ్యక్తం చేశారు. మృతుని కుటుంబాన్ని పరామ ర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కనుకుల రాంబాబు, అర్పణ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ గంధసిరి వెంకన్న, గ్రామ కమిటీ అధ్యక్షుడు కామగోని సారయ్య, అశోక్,వెంకటేష్, సురేష్ తోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# బొడ్రాయి దుర్గమ్మ పండగలకు హాజరైన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



జఫర్ గడ్, ఫిబ్రవరి 12 మేజర్ న్యూ సూర్య: మండలంలోని తమ్మడపల్లి జి డలంలోని గ్రామంలో ఘనంగా బొడ్రాయి, దుర్గమ్మ పండుగలను కార్యక్రమం జరిగింది. గ్రామస్తులంతా ఐక్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి హాజరై దుర్గామాత ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొడ్రాయి పండగ మన వెనుకటి సంప్రదాయమని, ఇలాంటి సంప్రదాయాలకు తెలంగాణ వైభవం వస్తుందని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉన్నదన్నారు. తమ్మడపల్లి జి గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని, గతంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చానన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు, మాజీ సర్పంచ్ అన్నెపు పద్మ అశోక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు అన్నేబోయిన బిక్షపతి, అన్నెం బ్రహ్మారెడ్డి, గుజ్జారి రాజు, నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య, మాజీ ఎంపీపీ సుదర్శన్, నాయకులు గాదపాక సుధాకర్ బాబు, కుల్ల మోహన్ రావు, ఎంపీటీసీల పురం జిల్లా అధ్యక్షుడు ఎడ్ల వెంకటస్వామి, సత్యనారాయణ రెడ్డి, ఇల్లందుల బాబు, గోనె జైపాల్ రెడ్డి, భాస్కర్ గ్రామాల ముఖ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొత్తగూడ మండల కేంద్రం లో ఈ నెల 21 న సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు.

### సేవాలాల్ మహారాజ్ జయంతి నిర్వహణ,కమిటీ నాయకులు బానోత్ నెహ్రు నాయక్.

కొత్తగూడ, ఫిబ్రవరి 12 (మేజర్ న్యూస్ ( సూర్య)జాతిని జాగృతం చేసి బంజారాల ఇలావేల్పు అయినా సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా ఈ నెల 21 న కొత్తగూడ మండల కేంద్రం లోని సేవాలాల్ మహారాజ్ సెంటర్ లో నిర్వహిస్తున్నట్లు సేవాలాల్ మహారాజ్ జయంతి నిర్వహణ కమిటీ నాయకులు బానోత్ నెహ్రు నాయక్ తెలిపారు. బుధవారం రోజున మండల కేంద్రం లో జయంతి నిర్వహణ కమిటీ సమావేశం జరిగింది. అనంతరం ఎంపీడీఓను కలిసి అధికారికంగా సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు చేయాలని వినతి పత్రం ఇచ్చారు. మండల కేంద్రం లోని ఇల్లందు రహదారిలో ఉన్న సేవాలాల్ మహారాజ్ సెంటర్ స్థలాన్ని పరిశీలించారు. ఈ నెల 21న జరుగు జయంతి కార్యక్రమానికి ప్రతి తండా నుండి పెద్దలు, జాతి ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు యువకులు హాజరు



కావాలని కోరారు. ఈ కార్యక్రమం లో నిర్వహణ కమిటీ నాయకులు రావొజీ నాయక్, హరిలాల్ నాయక్, రూప్ల నాయక్, రవి నాయక్, రాజన్న,పరమేశ్, రమేష్,సంతోష్, యాకస్వామి, సురేష్, గోపీచంద్,నరేష్, అశోక్, మహేందర్, సుమన్ తదితరులు పాల్గొన్నారు

# కెవికె ను సందర్శించిన స్కూల్ విద్యార్థులు





వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి12 మేజర్ న్యూస్ (సూర్య)ఆధునిక వ్యవసాయ పద్ధతులు,చిన్నపాటి ఆధాయ వనరుల పై విద్యార్థి దశ నుంచే అవగాహన కల్గి ఉండాలని కృషి విజ్ఞాన కేంద్రం కో ఆర్డినేటర్ డాక్టర్ రాజన్న అన్నారు. బుధవారం నెక్కొండ మండలం నుండి పీఎం శ్రీ స్కూల్ విద్యార్థులు మామునూర్ కృషి విజ్ఞాన కేంద్రం ను సందర్శించారు. స్కూల్ విద్యార్థులకు కెవికె ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రాజన్న అధ్వర్యంలో శాస్త్రవేత్తలు కెవికె చేస్తున్న సేవలు,కేంద్రంలోని అజోల్లా,బయో ఫ్లాక్ చేపల పెంపకం,వర్మికంపోస్ట్



తయారీ,ప్లాస్టిక్ మల్చింగ్ పద్ధతిలో కూరగాయల పెంపకం,పెరటిలో పెంచుకోవడానికి అనువైన కోళ్ల రకాలను ప్రత్యక్షంగా వివరించారు. అదేవిధంగా వ్యవసాయంలో ఉపయోగించే యాంత్రీకరణ పనిముట్లను విద్యార్థులచే ప్రత్యక్షంగా వీడింగ్, సోయింగ్ చేయించారు. విద్యార్థి దశ నుంచే ఆధునిక వ్యవసాయం,కుటుంబాలు ఆర్థిక వనరులు ఏలా సమాకూర్చుకోవలనే విషయాలపై అవగాహన కల్గి ఉండాలని డాక్టర్ రాజన్న విద్యార్థుల కు సూచించారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు సౌమ్య, అరుణాజ్యోతి,రాజు , సాయికిరణ్,సాయి చంద్,శుషురుత్ తదితరులు పాల్గోన్నారు.

# నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ కు మొట్లపల్లి విద్యార్థులు ఎంపిక

మొగుళ్ళపల్లి ఫిబ్రవరి 12 మేజర్ న్యూస్ (సూర్య ) మొగుళ్ల పల్లి మండలంలోని మొట్లపల్లిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు భీమనాధుని సాయి చరణ్, జన్నె అర్జున్ ఎంపిక అయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి లింగాల కుమార స్వామి తెలిపారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ కు ప్రతి సంవత్సరం మన పాఠశాల నుండి ఎంపిక అవుతున్నారని, ఈ సంవత్సరం కూడా మన పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న సాయి చరణ్,అర్జున్ విద్యార్థులు ఎంపిక అయ్యారని వారికి ఒక్కొక్కరికి ప్రతి సంవత్సరం 12 వేల రూపాయల చొప్పున నాలుగు సంవత్సరాలు అనగా ఇంటర్మీడియట్ స్థాయి వరకు మొత్తం 48000 రూపాయల స్కాలర్షిప్ వస్తుందని తెలిపారు. ఈ విద్యార్థులు ఎంపిక కావడానికి ప్రత్యేక శిక్షణ ఇచ్చిన గణిత ఉపాధ్యాయులు వీరయ్య మరియు ఉమారాణిల కృషి ఎంతో ఉందని అదేవిధంగా వీరికి సహకరించిన మిగతా సబ్జెక్ట్ ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు, అనంతరం విద్యార్థులను శాలువా తో సత్కరించి ప్రత్యేక



బహుమతులను అందజేశారు, ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ కరుణ , ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు నరసింహ స్వామి, సంపత్ కుమార్, వీరయ్య ,ఉమా రాణి, రవీందర్,గ్లోరి రాణి, శోభారాణి,శకుంతల, సందీప్, కవిత, రవి ప్రసాద్, వసంత, అనిల్ కుమార్ మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డికిసంపూర్ణ మద్దతు




హసన్పర్తి, ఫిబ్రవరి 12, మేజర్ న్యూస్ (సూర్య). తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ పార్ట్ టైం లెక్చరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం కాకతీయ యూనివర్సిటీలోని జాఫర్ నిజాం హాల్ లో తెలంగాణ అల్ యూనివర్సిటీస్ పార్ట్ టైం అధ్యాపకుల ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణలోని అన్ని యూనివేర్సిటీలలోని పార్ట్ టైం అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొని యూనివర్సిటీ లలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలపై చర్చించడం జరిగింది. అన్ని యూనివేర్సిటీలలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులు అందరికి క్లాస్ లతో సంబంధం లేకుండా కాలంతో సంబంధం లేకుండా సెల్ఫ్ ఫైనాన్స్ రెగ్యులర్ కోర్సులు అని తేడా లేకుండా అందరికీ మినిమం టైం స్కేల్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. అదేవిధంగా ఉమ్మడి నల్గొండ, వరంగల్, ఖమ్మం టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డికి సంపూర్ణ మద్దతు తెలపాలని ఏకగ్రీవంగా తీర్మానించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ అల్ యూనివర్సిటీస్ పార్ట్ టైం లెక్చరర్స్ అసోసియేషన్ మరియు కేయూ అధ్యక్షులు సోల్తి.కిరణ్ గౌడ్, జనరల్ సెక్రటరీ డా.ఎర్రం.నాగేందర్, డా.మరపాల కుమారస్వామి, డా.కాటేపాగా యుగేందర్, డా.శ్యామసుందర చారి, డా.రజినీకాంత్, డా.రవీందర్, డా.కుమారస్వామి, డా రుద్రవరం కృష్ణయ్య (తెలంగాణ రాష్ట్ర ఎయిడెడ్ కాలశాలల జనరల్ సెక్రటరీ), డా. మంచాల మహేశ్వర్ (పిఎస్టి యూ) పాల్గొన్నారు.

# బంగ్లాపల్లి సర్పంచ్ గిరి..బిఆర్ఎస్దే...?

### చిట్యాల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్, బెల్లంకొండ శ్యాంసుందర్ రెడ్డి

మొగుళ్ల పల్లి ఫిబ్రవరి 12 మేజర్ న్యూస్ (సూర్య ) బంగ్లా పల్లి సర్పంచ్ గిరి బి ఆర్ఎస్ పార్టీదే అని చిట్యాల మార్కెట్ మాజీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్, బెల్లంకొండ శ్యాంసుందర్ రెడ్డిలు అన్నారు. బుధవారం మండలంలోని బంగ్లా పల్లి గ్రామంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు అతి దగ్గరలో వస్తున్నందున కార్యకర్తలు అందరూ కష్టపడి బిఆర్ఎస్ జెండా ఎగరవేయాలని,ఈ స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపుతో అధికార పార్టీకి బుద్ధి చెప్పాలని అందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని,గెలిపించుకునే బాధ్యత కార్యకర్తలు దేనని , అన్నారు.రైతులందరికీ రుణమాఫీ, వానకాలం రైతుబంధు , యాసంగి రైతు బంధు అందరికి డబ్బులు వేశాకే బంగ్లా పల్లి గ్రామంలో ఓట్లు అడగాలని భూపాలపల్లి ఎమ్మెల్యే కు బి ఆర్ ఎస్ యూత్ అధ్యక్షులు అనుముల శ్రీధర్ రెడ్డి డిమాండ్ చేసారు .ఈ కార్యక్రమం లో మాజీ జెడ్పిటిసి జోరుక సదయ్య, కొరికిశాల మాజి సర్పంచ్ దానవేణి రాములు, పిడిసిల్ల మాజి



సర్పంచ్ నాయనకంటి ప్రభాకర్ రెడ్డి బంగ్లా పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఎం డి యాకుబ్ పాషా,ఉపాధ్యక్షులు సమ్మోజ్ ఓదెలు, మాజీ సర్పంచ్ అన్న బోయిన కుమార్, మాజీ ఉపసర్పంచ్ ఏడాకుల రాజి రెడ్డి, పోయిల రాజు, ఉప్పుల రాజు , అంజద్ పాషా ,గోనెల సాంబయ్య, అనుముల వీరారెడ్డి, అనుముల ముకుంద రెడ్డి,రఘుపతి, బొల్లం మొగిలి, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



హసన్పర్తి, ఫిబ్రవరి 12, మేజర్ న్యూస్ (సూర్య). హసన్పర్తి మండలం మడిపల్లి గ్రామానికి చెందిన లాయర్ చిర్ర ప్రవీణ్ అనారోగ్యంతో మరణించాడు. బుధవారం భౌతిక దేహానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కుటుంబానికి అండగా ఉంటానన్నారు. ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, ఆత్మకూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తంగళ్ళపల్లి తిరుపతి నిదునూరి సునీల్, బండ చంటి రెడ్డి, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### క్లాస్ మేట్ కుమార్తె, కుమారుడిని ఆశీర్వదించిన మిత్రబృందం..



కేసముద్రం,ఫిబ్రవరి 12, మేజర్ న్యూస్ (సూర్య)కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని కిష్టాపురం కు చెందిన బోడ కవిత,రవి నాయక్ దంపతుల కూతురు తన్మయి శ్రీ నూతన వస్త్ర పుష్పా లంకరణ వేడుక, కుమారుడు మహిత్ కుమార్ పంచ కట్టు వేడుకలలో రవి నాయక్ క్లాస్ మేట్స్ పాల్గొని చిన్నారులు ఆయురా రోగ్యాలు, సుఖ సంతోషాలతో ఉండాలని, నిండు నూరేళ్లు ఆ దేవుడి ఆశీస్సులు వారిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ చిన్నారులకు బహుమతి ప్రధానం చేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో క్లాస్మేట్స్ మిత్రబృందం చిలువేరు సమ్మయ్య గౌడ్, గొట్టం లక్ష్మినారాయణ, గొట్టం సుభాష్,పబ్బతి సారంగ పాణి, ఉపేందర్, చిట్ట కుమార్, అంబాల కిరణ్ గౌడ్, కంచ కట్టయ్య,గొట్టం సతీష్, యాకయ్య, యాకాంబ్రం,ముదిగిరి సూరయ్య, సుధాకర్, విజయ్ నాయక్,ఆటో అమీర్,జానీ పాల్గొన్నారు

### కేయూ రిజిస్ట్రార్ ప్రిన్సిపాల్ కు శుభాకాంక్షలు

### ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ నాగయ్య



తొర్రూర్ ఫిబ్రవరి 12 మేజర్ న్యూస్ (సూర్య) కాకతీయ విశ్వవిద్యాలయంలో నూతనంగా నియమింపబడిన కేయూ రిజిస్టర్, విశ్వవిద్యాలయం ప్రిన్సిపాల్ అయినా ఆచార్య వల్లూరు రామచంద్రం, ఆచార్య తాళ్ల పెల్లి మనోహర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన శాలువాతో సన్మానించి పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. బుధవారం ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్. ధర్మారపు నాగయ్య మాట్లాడుతూ మాదిగ జాతి ముద్దుబిడ్డలు మాదిగల్లో ఆణిముత్యాలు జాతి చైతన్యం కోసం అనునిత్యం పరితపిస్తూ శ్రమిస్తున్నారు అని ఆయన తెలిపారు. విద్య, ఉద్యోగ అవకాశాల్లో ఉన్నత పదవులు చేపట్టి జాతిని జాగృతం చేయవలసిన అవసరం ఎంతో ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఉపేందర్ మాదిగ, విద్యార్థి నాయకుడు మల్లేష్, పుల్ల కుమారస్వామి, ఎమ్మార్పీఎస్ నాయకులు యాకయ్య పాల్గొన్నారు.

### అన్నగా నేనున్నా... అధైర్యపడకండి

### భాదిత కుటుంబాలకు ఎమ్మెల్యే గండ్ర పరామర్శ



మొగుళ్ల పల్లి ఫిబ్రవరి 12 మేజర్ న్యూస్ (సూర్య ) అన్నగా నేనున్నా అధైర్య పడకండి అని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు బాధిత కుటుంబాలకు భరోసా కల్పించారు. బుధవారం మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన గుండారపు నరేష్ కుటుంబాన్ని పరామర్శించి, క్షణికావేశంలో నిర్ణయాలు తీసుకొని ప్రాణాలు కోల్పోవద్దని సూచిస్తూ ఆ కుటుంబాన్ని ఓదార్చారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన గుండారపు శంకరయ్య కుటుంబాన్ని పరామర్శించారు. ఇదే గ్రామంలో కొడారి ఐలయ్య కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన మండల శాఖ అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి,వెంట చిట్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ రఫీ, గాజర్ల అశోక్ ,టౌన్ ప్రెసిడెంట్ క్యా తరాజు రమేష్, పొల్లేని లింగారావు ,నడిగోడి రాము, శివ రెడ్డి, మందరవీందర్ గౌడ్, గుర్రపు రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఎస్సి సెల్ జిల్లా నూతన అధ్యక్షుడుగా తూల్ల రవి

### నియామక పత్రం అందజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి12 మేజర్ న్యూస్(సూర్య)వరంగల్ జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షుడుగా నూతనంగా నియమితులైన తూల్ల రవి కి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నియామక పత్రాన్ని అందజేశారు. బుధవారం హన్మకొండ లోని ఎమ్మెల్యే నివాస క్యాంప్ కార్యాలయం నందు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తూల్ల రవి కి నియామక పత్రం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్సి సెల్ అధ్యక్ష పదవికి వన్నె తెచ్చే విధంగా కష్టపడి పని చేయాలని పలు సూచనలు,సలహాలు చేశారు.అనంతరం రవి మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు తగిన న్యాయం చేస్తానని అన్నారు.ఎమ్మెల్యే కు,జిల్లా ప్రజలకు రవి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### పోతుగల్ లో చిన్నారి నిహారిక ను ఆశీర్వదించిన ఎమ్మెల్యే గండ్ర



మొగుళ్లపల్లి ఫిబ్రవరి 12 మేజర్ న్యూస్ (సూర్య ) మొగుళ్లపల్లి మండలం లోని పోతుగల్ గ్రామంలోబుధవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బొల్లెపెల్లి రాములు మనుమరాలు, పంజాల రాజ్యలక్ష్మి - శ్రీనివాస్ దంపతుల కుమార్తె చిన్నారి నిహారిక నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు వేడుకలో స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. అనంతరం వారి కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ నేతలతో కలిసి ఎమ్మెల్యే గ్రూపు ఫోటో దిగి, చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన సత్తన్న వీర అభిమాని బో ల్లపల్లి రాములు. రజిత దంపతులు ఆహ్వానించి, మంగళాహారతులతో స్వాగతం కలిపి శాలువాతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి,గాజర్ల అశోక్, పొల్లేని లింగారావు,బొల్లెపల్లి రాములు, మంద రవీందర్ గౌడ్ ,బో ల్లపల్లి రాకేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.ద

### మృతుల కుటుంబాలను పరామర్శించిన చల్లా



నడి కూడ ఫిబ్రవరి 12 మేజర్ న్యూస్:నడికుడ మండల కేంద్రంలో ఇటీవలే మృతిచెందిన చెందిన బిఆర్ఎస్ నాయకులు తోర్నే శంకర్ రావు,నెమరుగొమ్ముల లక్ష్మణ్ రావు కుటుంబాలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించి ఓదార్చారు.అనంతరం వారిరువురి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.మృతుల కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఇసుక సప్లయర్స్

### ఇష్టారాజ్యంగా ఇసుక డంపుల ఏర్పాటు

### జోరుగా సాగుతున్న ఇసుక రవాణా

### కన్నెత్తి చూడని అధికార యంత్రాంగం



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 12(మేజర్ న్యూస్ సూర్య):ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేసినా, డంపింగ్ చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని ఓ పక్క అధికారులు హెచ్చరిస్తున్నా భీమదేవరపల్లి మండలంలో మాత్రం ఇసుక సప్లయర్స్ వ్యాపారం మూడు టిప్పర్లు, ఆరు ట్రాక్టర్లుగా కొనసాగుతుంది. భీమదేవరపల్లి మండలంలో ఇసుక సప్లయర్స్ పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నారు. మండలంలోని ముల్కనూర్, కొత్తకొండ, ముస్తఫాపూర్, గట్లనర్సింగాపూర్, భీమదేవరపల్లి, కొప్పూర్ గ్రామాల్లో ఇసుక అక్రమ రవాణా యధేచ్ఛగా సాగుతుంది. ప్రధానంగా కొత్తకొండ ఎల్లమ్మ వాగు, కొప్పూరు వాగు నుండి రాత్రి వేళల్లో గుట్టు చప్పుడు కాకుండా ఇసుక రవాణా చేస్తున్నారని సమాచారం. అనుమతులు లేకుండా ఇసుక డంపులను ఏర్పాటు చేసి అధిక ధరలకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ముస్తఫాపూర్ గ్రామంలో ఏకంగా ప్రధాన రహదారిని ఆనుకొని ఇసుక డంపులు ఏర్పాటు చేసి, ఇసుక రవాణా చేస్తున్నారు. కాని ఇసుక డంపుల వైపు సంబంధిత అధికారులు కన్నెత్తి కూడా చూడటం లేదని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మొత్తం మీద మండలంలో ఇసుక అక్రమ రవాణాను, డంపుల ఏర్పాటును కట్టడి చేయడంలో అధికార యంత్రాంగం విఫలమయ్యారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇసుక డంపుల ఏర్పాటుపై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు అందిన స్పందించకపోవడం గమనార్హం. నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటుచేసిన ఇసుక డంపులను స్వాధీనం చేసుకొని, అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు.

# పార్టీ పై బురద జల్లే ప్రయత్నం మానుకోవాలి

### పార్టీ బహిష్కరించిన వ్యక్తుల కు

### ఓంకార్ పేరు ఉచ్చరించే అర్హత లేదు

### ఎంసిపిఐ (యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి




వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి12 మేజర్ న్యూస్ (సూర్య)అమరజీవి అసెంబ్లీ టైగర్ కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ స్థాపించిన పార్టీ పై బురద జల్లే ప్రయత్నం మానుకోవాలని,నియమ నిబంధనలకు తూట్లు పొడిచి బహిష్కరణకు గురైన వ్యక్తులు కామ్రేడ్ ఓంకార్,ఎంసిపిఐ పేరు ఉచ్చరించే అర్హత,హక్కు లేవని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఎం సి పి ఐ (యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పేర్కొన్నారు.బుదవారం వరంగల్ అండర్ బ్రిడ్జి ప్రాంతంలోని ఓంకార్ భవన్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ కేంద్రంలో మోడీ అధికారం చేపట్టాక మనువాద నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య పరిరక్షణకు పోరాటాలకు ముందుకు సాగలేని పరిస్థితి నెలకొన్నదని అన్నారు.ఇలాంటి పరిస్థితుల్లో కమ్యూనిస్టులు ఐక్యంగా ఒకటిగా కలిసి పోవాలని కోరారు.ఆ దిశలో అమరజీవి అసెంబ్లీ టైగర్ మద్ది కాయల ఓంకార్ ఎం సి పి పార్టీని స్థాపించి,ఎం సి పి ఐ గా, ఏం సిపిఐ(యు)గా రూపాంతరం చెందిందని గుర్తుచేశారు.ఓంకార్ స్థాపించిన పార్టీ ఆశయాల సాధనలో విరుద్ధంగా పనిచేసిన మోర్తాల చందర్ రావు,సింగతి సాంబయ్య లాంటి వ్యక్తులు పార్టీ నుంచి బహిష్కరణకు గురైన, వాళ్ల జీవనోపాధి,ఉనికి కోసం ప్రజల్లోకి రావాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు. అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఇప్పటికే మోర్తాల చందర్ రావు తెలంగాణ రైతు సంఘం పేరుతో దాతల వద్ద లక్షలాది రూపాయలు వసూలు చేసి రైతుల కోసం అని చెప్పి నమ్మించి రైతు భవన్ నిర్మించి అట్టి భవనాన్ని చివరకు తన సొంత అల్లుడి పేరుపై రిజిస్ట్రేషన్ చేయించి కాజే చేయాలని చూస్తున్న మోసకారి అని అన్నారు. అలాంటి విలువలు కట్టుబాట్లు లేని వ్యక్తులు ఓంకార్ పేరును గాని ఓంకార్ గారు స్థాపించిన ఎం సి పి, ఎం సి పి ఐ, ఎంసిపిఐ(యు) పేర్లను వాడుకునే హక్కు లేదని ఇలాంటి పద్ధతి మానుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.గతంలోనే జిల్లా ఎన్నికల అధికారి అయిన జిల్లా కలెక్టర్ కు వీళ్ళ అక్రమాలపై పిర్యాదు చేసింది అని అన్నారు.జాతీయ,రాష్ట్ర ఎన్నికల కమీషన్ లో రిజిస్టర్ పార్టీ అయిన యంసిపిఐ(యు) పార్టీ హక్కులను కాపాడటం ఎన్నికల కమిషన్ అధికారులపై ఉందని చట్ట రీత్యా వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని యంసిపిఐ(యు) నాయకులు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో వరంగల్ హనుమకొండ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్,ఎన్ రెడ్డి హంసారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి, మంద రవి, జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ రాష్ట్ర కమిటీ సభ్యులు నీల రవీందర్ కన్నం వెంకన్న,నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్,బిఎల్ఎఫ్ కన్వీనర్ ఐతం నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠినచర్యలు




### -అక్రమ రవాణా నివారణకు చెక్ పోస్టుల ఏర్పాటు

### -మహబూబాబాద్ రూరల్ సి ఐ సర్వయ్య

కురవి పిబ్రవరి 12,మేజర్ న్యూస్ (సూర్య ):ఇసుక అక్రమ రవాణా చేస్తే వాహన జప్తు తో పాటు క్రిమినల్ కేసు లు నమోదు అవుతాయని, కఠిన చర్యలు తప్పవని మహబూబాబాద్ రూరల్ సి ఐ సర్వయ్య హెచ్చరించారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు ఇసుక అక్రమ రవాణా నివారణకు జంగిలికొండ-నేరడ క్రాస్ రోడ్ సరిహద్దు లో కురవి,మహబాద్ రూరల్ పోలీసులు సంయుక్తం గా పోలీస్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రూరల్ సి ఐ సర్వయ్య మాట్లాడుతూచెక్ పోస్ట్ లలో పోలీసులు రెవిన్యూ, మైనింగ్ అధికారులు 24 గంటలు పాటు విధులు నిర్వహిస్తారని తెలిపారు.

కార్యక్రమం లో కురవి ఎస్ ఐ గంద్రాతి సతీష్, మహబాద్ రూరల్ ఎస్ఐ దీపిక, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### - గ్రామాలలో యూత్ కాంగ్రెస్

### ఉత్సాహంగా పని చేయాలి

### - యూత్ కాంగ్రెస్ మరిపెడ మండల అధ్యక్షుడు

### బానోత్ నరేష్ నాయక్



మరిపెడ,ఫిబ్రవరి 12,మేజర్ న్యూస్(సూర్య):రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు యూత్ కాంగ్రెస్ సిద్ధం కావాలని యూత్ కాంగ్రెస్ మరిపెడ మండల అధ్యక్షుడు బానోత్ నరేష్ నాయక్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడొచ్చిన యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలంతా సిద్ధంగా ఉండి సత్తా చాటాలన్నారు. గ్రామ గ్రామాలలో యూత్ కాంగ్రెస్ ఎంతో ఉత్సాహంగా పని చేయాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి యూత్ కాంగ్రెస్ ఎంతో కృషి చేసిందని,అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి యూత్ కాంగ్రెస్ నాయకులు శక్తివంచన లేకుండా కృషి చేసి సత్తా చూపాలన్నారు. ప్రజా సంక్షేమం,అభ్యున్నతి కోసం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మహిళలకు అందిస్తున్న ఉచిత బస్సు, రూ.500లకే గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతులకు రూ.500 బోనస్, రైతు భరోసా,రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు,తదితర పథకాలను గడపగడపకు తీసుకెళ్లి వివరించాలన్నారు. అర్హులైన లబ్ధిదారులందరికీ సంక్షేమ ఫలాలు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలే కాంగ్రెస్ గెలుపుకు నాంది పలుకుతుందన్నారు.కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసే ప్రతి ఒక్కరు విజయం సాధించేందుకు యూత్ కాంగ్రెస్ సైనికుల్లా శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ నాయకులు ముందుండి ఉత్సాహంగా పని చేయాలని ఆయన కోరారు.

### అరూరి కుటుంబాన్ని పరామర్శించిన ఉద్యమకారులు



వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి12 మేజర్ న్యూస్ (సూర్య)వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ తల్లి వెంకటమ్మ ఇటీవల మరణించగా బుదవారం అరూరి రమేష్ నివాసానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అనంతరం వెంకటమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన ఖిల్లా వరంగల్ మండలం తెలంగాణ ఉద్యమకారులు, బిఅర్ఎస్ నాయకులు బి జయశంకర్,ఎర్ర విజయ్ కుమార్ మాజీ సర్పంచ్, కలకోట్ల క్రాంతి కుమార్, వంగపురి సదానందం, ఉసిల్ల కిరణ్,తేలు రాకేష్, అంబాల ఉదయ్ కిరణ్, విశ్వతేజ్,సాజిత్ , రాజేందర్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో టెన్షన్ బిఆర్ఎస్ లో ఉత్సాహం





### ఉప ఎన్నికపై ఊహాగానాలు ఎన్నో మరో మారు కడియం వర్సెస్ రాజయ్య పోటీ ఉంటుందా???

ధర్మసాగర్ ఫిబ్రవరి 12 (మేజర్ న్యూస్)బీ కాంగ్రెస్ పార్టీ నేతలు అన్ని మండలాల్లో మండల సమావేశాలు నిర్వహిస్తుండగా బిఆర్ఎస్ పార్టీ నేతలు మాకు ఎవరూ పోటీ ఉండబోరని ఊహాగానాలతో గెలుపు పై సమీకరణలు చేసుకుంటున్నారు. రాష్ట్రంలో పదిమంది ఎమ్మెల్యేలపై బిఆర్ఎస్ పార్టీ అనర్హత వేటు వేయాలని కోర్టులను ఆశ్రయించగా కోర్టు తీర్పులు నేడు ఉన్న పరిస్థితులతో కాంగ్రెస్ పార్టీ నేతలు ఆయా నియోజకవర్గాల్లో సతమతమవుతున్నారు. స్టేషన్గన్పూర్ నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో కాంగ్రెస్ పార్టీ విడివిడిగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఎన్నిక ఏదైనా కడియం శ్రీహరి గెలుపు ఖాయమని కాంగ్రెస్ వర్గాలు అంటుండగా కాంగ్రెస్ పార్టీలో అనేక గుంపులు ఉన్నాయని ఆ గుంపులు మాకే చేస్తాయని బిఆర్ఎస్ పార్టీ నేతలు ఉవ్విళ్ళూరుతున్నారు. పార్టీ ఏదైనా ప్రజలు మాత్రం ఓటు ద్వారానే పట్టం కడతారని, రాజులు బ్యాలెట్ బాక్స్ లోనే పుడతారని, రాజ్యాంగం ఇచ్చిన హక్కుతోనే ఎమ్మెల్యేలను ఎన్నుకుంటారని అయితే ఉప ఎన్నికలు వస్తే ఎవరికి ప్రయోజనం అని పలు ప్రశ్నించుకుంటున్నారు. ధర్మసాగర్ మండలంలోని వివిధ గ్రామాల్లో ఇప్పటికే కాంగ్రెస్ నేతలు ఐక్యత రాగం వినిపించే పనిలో రహస్య సమావేశాలను నిర్వహిస్తున్నారు. నాడు ఇందిరమ్మ కోసం పనిచేసిన నేతలు కడియం శ్రీహరికి పనిచేయడానికి ససేమిరా అంటున్నట్లు తెలుస్తుంది. ఆయా గ్రామాల్లో కడియం శ్రీహరి వర్గీయులకు పాత కాంగ్రెస్ నాయకులకు మధ్య పచ్చ గడ్డి వేస్తే బగ్గుమంటుందన్న ట్లుగా నాయకులు వ్యవహరిస్తున్నారు. నేడున్న పరిస్థితిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని మారిస్తే చెప్పలేమని కడియం శ్రీహరితే చిత్తుచిత్తుగా ఓడిస్తామని కాంగ్రెస్ లో ఉన్న కొంతమంది సీనియర్ నేతలే అనుకుంటున్నారని గుసగుసలాడుతున్నారు. పార్టీలో స్వయంగా ఫిర్యాదు చేయలేక ఉన్న పరిస్థితులను అధినాయకత్వం చెప్పలేక కొంతమంది నేతలు సతమతమవుతుండగా బిఆర్ఎస్ పార్టీ నేతలు మాత్రం విజయం పైనే గురిపెట్టినట్లు ప్రచారం చేసుకుంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలపై ఈ ప్రభావం ఎంతవరకు ఉంటుందో అని సర్పంచ్ అభ్యర్థులుగా పోటీ చేయనున్న ఆశావాహులు సైతం ఈ అంశాలపై సతమతమవుతున్నారు. నియోజకవర్గానికి అసలు ఉప ఎన్నిక అనేది వస్తుందా లేదా అన్నది ప్రశ్నార్ధకంగా ఉండగా ఇక్కడ మాత్రం అందుకు భిన్నంగా ఎన్నికలు ఎదుర్కొనేందుకు నేను సిద్ధంగా ఉన్నానంటూ కడియం శ్రీహరి బహిరంగ ప్రకటన చేయటంతో కాంగ్రెస్ నేతలు దిగాలు పడుతున్నారు. బిఆర్ఎస్ పార్టీ నేతలు రెట్టించిన ఉత్సాహంతో కాంగ్రెస్ ను కడియం శ్రీహరి ని ఓడించడానికి అధిష్టానంతో చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తుంది. బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లు ఇప్పటికే ఉపఎన్నికపై రాజయ్యను అప్రమత్తం చేస్తున్నట్లుగా నేతలు అనుకుంటున్నారు. నియోజకవర్గ పరిస్థితులపై ధర్మసాగర్ మండల ఓటర్లు ప్రముఖ పాత్ర పోషించడంతోపాటు కాంగ్రెస్ పార్టీని గెలిపించడానికై కష్ట నష్టాలకు ఓర్చుకుని కాంగ్రెస్ పార్టీకి పనిచేస్తే బిఆర్ఎస్ పార్టీలో గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి మమ్మల్ని పట్టించుకోవడం లేదని పలువురు కాంగ్రెస్ నేతలు బహిరంగంగానే గతంలో రోడ్ ఎక్కారు. కరుణాపురం గ్రామంలోని నేషనల్ హైవే వద్ద ఇందిరమ్మ కమిటీలను వ్యతిరేకించిన కొంతమంది నాయకులు కాంగ్రెస్ పార్టీలోనే నేటికీ కొనసాగుతున్నామని అవకాశం మా చేతులకు ఎప్పుడో ఒకసారి వస్తుందని వారు అప్పట్లోనే ప్రకటించారు. నేడు మారుతున్న పరిస్థితులు దేనికి సంకేతం అని అసలు ఎన్నిక వస్తుందో రాదో తెలియకుండానే అనేకమంది ఊహాగానులకు గెలుపు, ఓటమిలను నిర్ణయిస్తున్నారని కొంతమంది కాంగ్రెస్ నేతలు వాపోతున్నారు. నియోజకవర్గంలో పోటీలు ఉండే అభ్యర్థులకు ముచ్చమటలు పుట్టించే పరిస్థితిలు ఉన్నాయని పలువురు విశ్లేషకులు అంటున్నారు. ఎక్కడ పది మంది కూడిన ఉప ఎన్నికపైనే మాట్లాడుకోవటం కొసమెరుపుగా ఉంది. సర్పంచ్ అభ్యర్థులుగా కొంతమంది కాంగ్రెస్ పార్టీలో ఇందిరమ్మను ఆశ్రయిస్తుండగా, మరి కొంతమంది స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే గా ఉన్న కడియం శ్రీహరి వద్దకు నిత్యం వెలుతు టికెట్లు మావే అని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. నేడున్న పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు బిఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచ్ అభ్యర్థులపై పోటీ చేసి గెలుపొందుతారా అనే ప్రశ్నలు అనేకం వ్యక్తం చేస్తున్నారు. ఉప ఎన్నిక ఎప్పుడు వచ్చినా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాను అన్న కడియం శ్రీహరి ప్రకటన అందరిలో ఆందోళన రేకెత్తిస్తుంది. రాజకీయంగా ఎంతో అనుభవం గల కడియం శ్రీహరి ప్రకటన చేయకుంటే బాగుండేదన్న అభిప్రాయాన్ని పలువురు కాంగ్రెస్ నేతలు వ్యక్తం చేస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీ గెలుపుపై అనేక ఆశలు పెట్టుకుని రాజయ్య అభ్యర్థిత్వం ఖరారు అయినట్లయితే మా పరిస్థితి ఎలా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ కిమారిన కొంతమంది నేతలు తిరిగి బీఆర్ఎస్ వైపు చూస్తున్నారు. నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో ఇందిరమ్మకు చెందిన కొంతమంది కాంగ్రెస్ నేతలు ఉండగా వారు సైతం మా పరిస్థితి కడియం శ్రీహరి వినడానికి సిద్ధంగా లేదు అన్న అపవాదులు మాత్రం మూటకట్టుకుంటున్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అనేది బ్రతకాలంటే కడియం శ్రీహరి గెలవాలని అనేకమంది ఆశ భావం వ్యక్తం చేస్తుండగా కడియం శ్రీహరి కున్న పేరు కూతురు కోసం మంట కలుపుకున్నాడు అన్న విమర్శలు పలువురు నేతలు చేస్తున్నారు. కాంగ్రెస్ వర్సెస్ బిఆర్ఎస్ పార్టీ అన్ని ఎన్నికల్లో ఎదుర్కోడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ నేతలపై కార్యకర్తలు నమ్మకం కోల్పోయిన స్థితిగతులు ఉన్నాయని అంటున్నారు. బిఆర్ఎస్ పార్టీలో ఉంటూనే కాంగ్రెస్ కు కొమ్ముకాసిన కొంతమంది నేతలు ఉన్నారని, అలాగే కాంగ్రెస్ పార్టీలో ఉంటూ రాజయ్య చుట్టు తిరిగే నేతల సైతం ఉన్నారని గమ్మతైన చర్చ ధర్మసాగర్ మండలంలో కొనసాగుతుంది. నేడున్న పరిస్థితుల దృష్ట్యా మాదిగ అభ్యర్థిగా డబ్బులు ఉండి వేరే పార్టీ నుండి వచ్చినట్లయితే గెలుపు కూడా సులభతరం అవుతుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. రాజయ్య పై నమ్మకం లేదని కొంతమంది కడియం శ్రీహరినీ నమ్మరాదని మరికొంతమంది అనుకుంటుండగా మిగతా రాజకీయ పార్టీలోని అభ్యర్థులు బలంగా ఉంటే వీరిద్దరి ఓటమి ఖాయం అన్న వాదన సైతం ధర్మసాగర్ వేదికలపై వినపడుతున్నాయి. అయితే నియోజకవర్గంలో అంత బలమైన నాయకుడు ఎవరూ లేకపోవడంతో వీరిద్దరి మధ్యనే పోటీ ఉంటుందని, సందులో సడే మియా అన్నట్టుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని మారిస్తే వేరే రకంగా ఉంటుందన్న వాదన సైతం చేస్తున్నారు. నియోజకవర్గంలో నాయకుల మధ్య ప్రెస్ మీట్లు వారు చేసుకున్న ఆరోపణలపై పలువురు పెదవి విరుస్తున్నారు. ఒకరు మచ్చలేని నాయకుడిగా చెప్పుకుంటూ, మరొకరు అవినీతికి మారుపేరు ఆయనే అంటూ ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారు. నేడు ఉప ఎన్నిక వస్తే ప్రజలు తీర్పు ఎవరికి ఇస్తే వారే మచ్చలేని నాయకుడి గా మిగిలిపోతారా అన్న ప్రశ్నలు ప్రజలు సంధిస్తున్నారు. ప్రజల మధ్య ఉండే ప్రజా నాయకులు ప్రజలకు మంచి చేయడంపై ప్రెస్ మెట్లు పెట్టుకుంటే బాగుంటుందని వారి వ్యక్తిగత విమర్శలు చేసుకుంటే ఓటర్ల మధ్య ఎలా తిరగ గలుగుతారని ద్వితీయ శ్రేణి నాయకులుగా చెప్పుకున్న కొంతమంది బహిరంగనే విమర్శిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీ లు మాత్రమే లేవని మిగతా పార్టీలు కూడా ఉన్నాయని మిగతా పార్టీల అభ్యర్థులు గట్టివారు ఎవరైనా నియోజకవర్గంపై శ్రద్ధ వహిస్తే ఇద్దరు పారిపోవాల్సి వస్తుందన్న ఊహాగానాలను పలువురు స్తబ్దంగా ఉండే నాయకులు, యువకులు అనుకుంటున్నారు. నియోజకవర్గానికి మంచి చేసే నాయకున్నే ఆయా పార్టీలు నిర్ణయించాలని పార్టీలోని కార్యకర్తల మనోభావాలు వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో గ్రూపు తగాదాలు లేవంటూనే గ్రూపులకు ఆధిపత్యం వహిస్తున్న కొంతమంది పై పార్టీ చర్యలు తీసుకోవాలన్న ఫిర్యాదులను గతంలో చేసినప్పుడు ఎమ్మెల్యే నే ఫైనల్ అన్న కాంగ్రెస్ అధినాయకత్వం మాటలను అధికార పార్టీ కార్యకర్తలు ఉప ఎన్నికల్లో పట్టించుకుంటారా లేదా అన్నదే వెయ్యి టన్నుల ప్రశ్నగా మిగులుతుంది.

## జేఈఈ మెయిన్స్ 2025 ఫలితాల్లో సత్తా చాటిన మహబూబాబాద్ కుర్రోడు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12(మేజర్ న్యూస్ (సూర్య) జేఈఈ మెయిన్స్ 2025 ఫలితాల్లో మహబూబాబాద్ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు ఉమ్మగాని మధు - కృష్ణవేణి ల పెద్ద కుమారుడు వశిస్ట్ గౌడ్ 98.14 శాతం తో అత్యున్నత ప్రతిభ కనపరిచాడు. మంగళవారం ప్రకటించిన జేఈఈ మెయిన్స్ లో మంచి ర్యాంకు సాధించిన పట్ల కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు ఆనందం వ్యక్తం చేశారు. మొదటి సారి మానుకోట లో జేఈఈ ర్యాంకు సాధించిన వశిష్ట కు



మార్గదర్శి బీఈడీ కాలేజి ప్రిన్సిపల్ డాక్టర్ ఉమ్మగాని అరుణ్ కుమార్, మహబూబాబాద్ జిల్లా టీయూడబ్ల్యూజే( ఐజేయు ) అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపెల్లి శ్రీహరి, తోటి జర్నలిస్టులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# కేసీఆర్ క్రికెట్ కప్ 2025 ప్రారంభం





హనుమకొండ ప్రతినిధి డిసెంబర్ 12 మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో బుధవారం కేసీఆర్ క్రికెట్ కప్ 2025 టోర్నీ ఘనంగా ప్రారంభమైంది. శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డా. బండ ప్రకాశ్, మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ టాస్ వేసి పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా డా. బండ ప్రకాశ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో క్రీడలకు విశేష ప్రోత్సాహం లభించిందని గుర్తుచేశారు. క్రీడాకారులకు నగదు బహుమతులు, ఇంటి స్థలాలు అందించడంలో కేసీఆర్ కీలక పాత్ర పోషించారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా క్రీడా మైదానాల అభివృద్ధి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందని తెలిపారు. మాజీ చీఫ్ విప్ బీఆర్ఎస్ పార్టీ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ, కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం ఈ పోటీలు నిర్వహిస్తున్నామని అన్నారు. క్రీడల ద్వారా యువతలో పోటీ తత్వం, గెలుపోటములను సమానంగా స్వీకరించే గుణాలు పెంపొందుతాయని తెలిపారు. వరంగల్ క్రికెటర్లను ప్రోత్సహించేందుకు కాకతీయ క్రికెట్ అకాడమీతో కలిసి టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని వెల్లడించారు.మొదటి రోజు మూడు గ్రౌండ్లలో జరిగిన తొమ్మిది మ్యాచ్‌ల్లో 59వ, 52వ, 57వ, 61వ, 53వ, 47వ, 62వ, 54వ, 58వ డివిజన్లు విజయం సాధించాయి. రేపు మూడు సెషన్లలో జరగనున్న ప్రధాన మ్యాచ్‌లు 11వ డివిజన్ %జం% 5వ డివిజన్,49వ డివిజన్ %జం% 4వ డివిజన్,63వ డివిజన్ %జం% 7వ డివిజన్,57వ డివిజన్ %జం% 50వ డివిజన్,48వ డివిజన్ %జం% 61వ డివిజన్ లు తలబడనున్నాయని అన్నారు.ఈ పోటీలు ప్రాంతీయ క్రీడాకారులకు అద్భుతమైన వేదికగా నిలుస్తున్నాయని నిర్వాహకులు తెలిపారు.

## మహా కుంభమేళలో పవిత్ర స్నానం చేసిన గంట రవికుమార్



వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి12 మేజర్ న్యూస్ (సూర్య)మహా కుంభమేళ ప్రయాగ్ రాజ్ ఘాట్ వద్ద మాఘ శుద్ధ పౌర్ణమి సందర్భంగా పవిత్ర స్నానం చేసి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ మహా శివుడిని కోరుకున్న బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్.మహా కుంభమేళ భారత సంస్కృతికి చిహ్నం అన్నారు.దేశ రాష్ట్రపతి, ప్రధాని నుండి సామాన్య ప్రజల వరకు ప్రతి ఒక్కరు సగర్వంతో చెప్పుకునే అరుదైన వేడుక మహా కుంభమేళ.కుల వర్ణ వర్గ ఆర్థిక లింగ భేదాలు లేకుండా సనాతన ధర్మ ఉపాసకులు సమైక్యంగా త్రివేణి సంగమం సాక్షిగా జరుపుకుంటున్న మహా కుంభమేళ భారత సాంస్కృతిక వైభవం నిత్య సజీవం అని మరోమారు ప్రపంచానికి చూపిందని అన్నారు.

## ఘనంగా యశస్వి హాస్పటల్ ప్రారంభం

**ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యేలు కేఆర్ నాగరాజు, నాయిని రాజేందర్ రెడ్డి**





హనుమకొండ ప్రతినిధి ఫిబ్రవరి 12 మేజర్ న్యూస్ సూర్య:హనుమకొండ భీమారం రోడ్ లో ఇటీవల నూతనంగా నిర్మించిన యశస్వి హాస్పటల్ ప్రారంభోత్సవం ఘనంగా ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,డోర్నకల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ లు హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి యాజమాన్యం, డాక్టర్స్ లకు అభినందనలు తెలియజేశారు. డాక్టర్స్ చైతన్య పృథ్వీరాజ్ తో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వచ్చిన అతిథులను హాస్పిటల్ యాజమాన్యం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ హాస్పిటల్ పేద ప్రజలకు అందుబాటులో ఉండాలని నిరంతరం మెరుగైన వైద్య సేవలు ప్రజలకు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఐపిపి నాయకులు పులి అనిల్ కుమార్, కార్పొరేటర్లు సిరంగి సునీల్, జక్కుల రజిత, 55వ డివిజన్ అధ్యక్షుడు కొంక హరిబాబు, కాంగ్రెస్ నాయకులు మన్నే బాబు రావు, గడ్డం శివరాం ప్రసాద్, జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ గడ్డం వరుణ్, చల్లా సుమంత్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళిని పాటించాలి

**-సామాజిక మాధ్యమాల్లో అసత్యాలను ప్రచారం చేయవద్దు.**

**-ఉల్లంగిస్తే కఠిన చర్యలు.**

**-సీరోల్ ఎస్సై సిహెచ్ నగేష్**



కురవి పిబ్రవరి 12,మేజర్ న్యూస్ (సూర్య ):రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల నియమావళిని పాటించాలని సీరోల్ ఎస్సై సి హెచ్ నగేష్ అన్నారు. బుధవారం సీరోల్ పోలిస్ స్టేషన్ పరిధిలోనికందికొండగ్రామంలో ఎన్నికల నియమావళిపై వివిధ స్థానిక ప్రజలు ,యువత, రాజకీయపార్టీల నాయకులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఎన్నికల కమిషన్ సూచనలు పాటించాలన్నారు. సామజికమాధ్యమాల్లో వచ్చే తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని, ప్రచారం చేయవద్దని సోషల్‌మీడియా మీద పోలీస్‌శాఖ నిఘా ఉంటుందని తెలిపారు. నిజనిజాలు తెలుసుకోకుండా సామజిక మధ్యమాల్లో అసత్యాలను ప్రచారం చేస్తే గ్రూప్ నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠినచర్యలు ఉంటాయన్నారు. అవంచనీయ సంఘటనలు జరిగితేపోలీస్ సిబ్బందికి సమాచారమిచ్చి సహకరించాలన్నారు.కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్స్ వీరయ్య,శాంసన్ పోలీసు కానిస్టేబుల్స్ రాజా,నరేష్,వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు, గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# హెూప్ స్టెప్స్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

**దివ్యాంగురాలికి వీల్ చైర్ అందజేత.**

**-టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్**



కురవి పిబ్రవరి 12,మేజర్ న్యూస్ (సూర్య ):మానవతాదృక్పథం తో దివ్యాంగులకు వీల్ చైర్ లు అందజేస్తున్న హెూప్ స్టెప్స్ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా సీరోలు మండలంకొత్తూరు(సి) శివారు గుజిలీతండాకు చెందిన బాదావత్ ఉమ అనే దివ్యాంగ బాలికకుహెూప్ స్టెప్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీల్ చైర్ ను అందజేసి తమ విశాల హృదయాన్ని చాటుకున్నారు.వివరాల్లోకి వెళితే గుజిలీతండాకు చెందిన బాదావత్ ఉమ పుట్టుకతోనే దివ్యాంగురాలు బాలిక తండ్రి చిన్నతనంలోనే మరణించడంతో తల్లి పద్మ పోషణలోనే పెరుగుతుంది.నడవలేని స్థితిలో నేలపైనే పాకుతూ తీవ్రమైన ఇబ్బందిని ఎదుర్కొంటుంది. బాలిక ఉమ పరిస్థితిని గమనించిన కొత్తూరు(సి) గ్రామనివాసి, సీరోలు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మలిశెట్టి వేణు హెూప్ స్టెప్స్ ఫౌండేషన్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఫౌండేషన్ బాధ్యులు హెూప్ స్టెప్స్ ఫౌండేషన్ చైర్మన్ నాగవల్లి శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం గుజిలితండాకు వచ్చి టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ చేతులమీదుగా వీల్ చైర్ ను దివ్యాంగబాలికకు అందజేశారు.ఈ.సందర్భంగా హెూప్ స్టెప్స్ ఫౌండేషన్ చైర్మన్ నాగవెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో 150మందికిపైగా దివ్యాంగులకు ఇప్పటివరకు వీల్ చైర్ లు అందజేయడం జరిగిందనితెలిపారు.గుజిలీతండాలో ఇటీవలే పునఃప్రారంభం అయిన గుజిలీతండా పాఠశాలలోని అంగన్వాడీ కేంద్రానికి ఒక సీలింగ్ ఫ్యాన్ ను తమ సంస్థ తరుపున విరాళంగాఅందజేస్తామన్నారు.కార్యక్రమంలో పడాల కృష్ణారెడ్డి, చిప్పరపల్లి వెంకన్న, ఆర్ఎంపీ వైద్యులు షేక్ యాకూబ్, జాటోత్ తులిస్యా, ఫౌండేషన్ సభ్యులు కుర్రె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు



కేసముద్రం, ఫిబ్రవరి 12, మేజర్ న్యూస్ (సూర్య) కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని అమీనాపురం కు చెందిన నవీన్,శైలు రిసెప్షన్ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నూతన వధూవరులను ఆశీర్వదించిన వారిలో పోలీస్ కానిస్టేబుల్ ఈశ్వర్,ధన్నసరి మాజీ ఉప సర్పంచ్ బానోత్ వెంకన్న,మార్కెట్ డైరెక్టర్ ఎండీ అయూబ్ ఖాన్, పండుల ఆనంద్, యశ్వంత్ తదితరులు ఉన్నారు.

## అంగరంగ వైభవం గా లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవం



కురవి పిబ్రవరి 12,మేజర్ న్యూస్ (సూర్య ):మాఘ మాసంలో శుక్ల పక్షం పౌర్ణమి బుధవారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రం కురవి మండలం నేరడ గ్రామం లో శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం పూర్వం నుండి ప్రతి ఏటా మాఘ మాసం పౌర్ణమి రోజున గ్రామ పెద్దలు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై స్వామి వారి కళ్యాణ మహోత్సవం ను కన్నుల పండుగగా నిర్వహించుకున్నారు. అనాదిగా ఆనవాయితీగా వస్తున్న కార్యక్రమాన్ని ప్రధాన అర్చకులు సుధాకరాచారి,వేద మంత్రోచ్చరణాల నడుమ కళ్యాణ,అభిషేకాది కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. గ్రామ పెద్దలు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ కమిటీ సభ్యులు కొలిపాక రాములు,అబ్బయ్య,ఆంజనేయులు దంపతులు,మదూరి వీరభద్రం,కొయ్యల సత్యం, నూకల వెంకయ్య,నూకల మల్లయ్య,కురవి ఆలయ కమిటీ చైర్మన్ కొర్ను రవీందర్ రెడ్డి రాజేందర్ రెడ్డి,బాల్నే సుమన్,తిపిరి శెట్టి ప్రసన్న కుమార్ దంపతులు,రవి కుమార్,ఇరుగు వెంకన్న,ప్రశాంత్,అనిల్ భజన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

కురవి పిబ్రవరి 12,మేజర్ న్యూస్ (సూర్య ):కురవి మండల కేంద్రంలోని ఓం ఫంక్షన్ హాల్ లో బి ఆర్.ఎస్ పార్టీ కురవి మండల ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఆ పార్టీ మండల అధ్యక్షులు తోట లాలయ్య ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలు,ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై చేయు పోరాటం పై మాజీ మంత్రి డి.ఎస్. రెడ్యానాయక్ దిశా నిర్దేశం చేస్తారని అన్నారు. కార్యక్రమానికి వివిధ గ్రామాల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు,మాజీ సర్పంచులు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు,గ్రామ మండల ముఖ్య కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో బిజెపి నేతల సన్నాహక సమావేశం




హనుమకొండ ప్రతినిధి ఫిబ్రవరి 12 మేజర్ న్యూస్ సూర్య:తెలంగాణలో జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం హనుమకొండ హంటర్ రోడ్ దీన్ దయాళ్ నగర్‌లోని బిజెపి జిల్లా కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి అధ్యక్షత వహించారు.ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు.ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో చేపట్టవలసిన కార్యాచరణపై నేతలకు మార్గదర్శనం చేశారు.టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డిని గెలిపించాలని కోరారు.వరంగల్ - ఖమ్మం - నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి బలపరచిన టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించేందుకు ప్రతి ఓటర్ని కలిసిప్రచారం నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు మార్తినేని ధర్మారావు, జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జి ఈరెల్లి చంద్రశేఖర్, నియోజకవర్గ ఇన్చార్జి రమేష్ నాయకులు అర్పి జయంత్ లాల్, నర్మెట్ట శ్రీనివాస్, ఆకుల శ్రీకాంత్ పటేల్, మాలోతు నాను నాయక్, కార్పొరేటర్ గుజ్జుల వసంత మహేందర్ రెడ్డి, సంద్ర మధు, డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## పి ఎం ఎస్ హెచ్ ఆర్ ఐ పాఠశాలల నిర్వహణపై వర్క్ షాప్



### యుడైస్ ప్లస్,ఆధార్ వెలిడేషన్ అత్యంత ప్రాధాన్యత గల అంశం -డాక్టర్ ఏ.రవీందర్ రెడ్డి.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 12 (మేజర్ న్యూస్ (సూర్య)మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోనీ ఏకశిలా హోలీ ఏంజెల్ పాఠశాల లో వరకు ఎం ఈ ఓ లు, పి ఎం ఎస్ ఆర్ ఐ ప్రధానోపాధ్యాయులు, ఎంఐఎస్ కోఆర్డినేటర్ లకు పి ఎం శ్రీ, యుడైస్ యాక్టివిటీస్ అపార్ జనరేషన్ మీద బుధవారం వర్క్ షాప్ నిర్వహించారు.అదేవిధంగా ఐఎఫ్పి ప్యానెల్ లో శిక్షణ శిబిరం గణితము జీవశాస్త్రము , భౌతిక శాస్త్రాలకు,సాంఘిక శాస్త్రం లోకు సంబంధించిన ఐ ఎఫ్.పి ప్యానల్స్, డిజిటల్ బోర్డులకు సంబంధించిన కాంప్లెక్స్ స్థాయి శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశాలు మహబూబాబాద్ లోని గవర్నమెంట్ హై స్కూల్లో, జిల్లా పరిషత్ కంకర బోర్డ్ పాఠశాలలో బుధవారం విజయవంతంగా నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు ఐ ఎఫ్ పి, డిజిటల్ బోర్డులను వినియోగిస్తూ బోధనను సమర్థవంతంగా చురుకుగా చేయాలని, అలాగే కాంప్లెక్స్ స్థాయిలో శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏడి రాజేశ్వర్,ఎఫ్ఏఓ మహంకాళి బుచ్చయ్య, ప్లానింగ్ కోఆర్డినేటర్ పూర్ణచందర్, క్వాలిటీ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ ఆజాద్ , ఏసి సంతోష్, హెడ్మాస్టర్ శ్రీ కోటియ, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిరి నాయక్,రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా నివారణకు చెక్ పోస్ట్ ఏర్పాటు




మహబూబాబాద్, ఫిబ్రవరి 12 (మేజర్ న్యూస్ సూర్య)మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఆదేశాల మేరకు ఇసుక అక్రమ రవాణాను ఆపడానికి మహబూబాబాద్ రూరల్ పోలీస్ సర్కిల్ పరిధిలోనీ కురవి, మహబూబాబాద్ రూరల్ పోలీస్ లు సంయుక్తంగా జంగిలిగొండ క్రాస్ రోడ్ వద్ద చెక్ పోస్ట్ ఏర్పాటు చేశారు. బుధవారం జంగిలిగొండ క్రాస్ రోడ్ వద్ద చెక్ పోస్ట్ ను మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య, ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కురవి ఎస్సై సతీష్,రూరల్ ఎస్సై దీపిక, ప్రొబేషనరీ ఎస్ఐ నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.